జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 14 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మోడీ తర్వాత ఎవరు?



- గతంలో ఎన్నడూ లేనంతం బలంగా బీజేపీ
- మిత్రపక్షాల మద్దతుతో మరికొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంది
- ఇక కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది
- మూడోసారి మెజారిటీ రాకపోయినా.. అధికారం మాత్రం చేజిక్కించుకుంది.
- ఆర్ఎస్ఎస్ 75 ఏళ్లు దాటినవారు రాజకీయాల్లో రిటైర్ కావాలంటోంది
- మోదీకి సెప్టెంబర్‌తో 75 ఏళ్లు పూర్తికానున్నాయి
- ఈనేపథ్యంలో మోదీ తర్వాత ఎవరు అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది.

**అమరావతి**

గడిచిన 11 ఏళ్లలో బీజేపీ దేశంలో గతంలో ఎన్నడూ లేనంతం బలంగా మారింది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో సొంతంగా అధికారంలో ఉంది. మిత్రపక్షాల మద్దతుతో మరికొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇక కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మూడోసారి మెజారిటీ రాకపోయినా.. అధికారం మాత్రం చేజిక్కించుకుంది. దీనికి కారణం మోదీ మేనియా.. ఇది ఎవరూ కాదనలేరు. మోదీ కారణంగానే బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారం చేపట్టింది. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించింది. అయితే ఆర్ఎస్ఎస్ 75 ఏళ్లు దాటినవారు రాజకీయాల్లో రిటైర్ కావాలంటోంది. మోదీకి సెప్టెంబర్‌తో 75 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈనేపథ్యంలో మోదీ తర్వాత ఎవరు అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. - మిగతా3లో



## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్

- ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు
- రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులు


## ఇక భవిష్యత్.. అంతా గ్రీన్ ఎనర్జీదే

- పెట్టుబడిదారులపై టారిఫ్ భారం వద్దు
- ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ
- విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి



**అమరావతి**

గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించు కోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు - మిగతా3లో



## గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

- ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు
- ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది
- ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు"



## నా ప్రాణానికి ప్రమాదం

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!
- 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి
- మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్
- రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలి



## చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎలక్షన్ కావొచ్చు


- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- "రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు
- ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది
- రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ
- పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్.

**తాడేపల్లి**

ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. - మిగతా3లో

## అల్పపీడనం.. భారీ వర్షాలు

- అప్రమత్తమైన ప్రభుత్వం
- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101
- అధికారులతో సమీక్షించిన మంత్రి అనిత



**అమరావతి**

అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలు నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ సందర్భంగా హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గురువారం ఉత్తరాంధ్ర, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి స్వయంగా - మిగతా3లో

## పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు పట్టుకుంది

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజం
- రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయి
- జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారు
- తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోంది
- మంత్రి పయ్యావుల కేశవ్




**అమరావతి**

పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు - మిగతా3లో

# గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. "గతంలో రాష్ట్రంలో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి



తీసుకుంటున్నారు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దీనితో పిటిషనర్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అవి అందరికీ అందుబాటులో లేవన్నారు. ఇందుకు పాస్‌పోర్టును ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్‌పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ పేర్కొన్నారు. ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# నాడు సోనియా పేరు ఓటరు లిస్టులో ఎలా చేరింది? రాహుల్‌కు బీజేపీ కౌంటర్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పలు ప్రశ్నలు లేవనెత్తుతుండగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)దీనికి కౌంటర్ వేసింది. రాహుల్ తల్లి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరురాలు కావడానికి ముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరును ఎలా చేర్చారని ప్రశ్నించింది. భారత ఓటర్ల జాబితా విషయంలో నాడు సోనియా గాంధీ చేసిన ప్రయత్నం ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోంది. అందుకే అనర్హులు, అక్రమ ఓటర్లను క్రమబద్ధీకరించడంపై రాహుల్‌కున్న వ్యతిరేకత ఇప్పుడు బయటపడుతోందంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరు తొలుత 1980లో ఓటర్ల జాబితాలో కనిపించింది . ఆమె భారతీయ పౌరురాలు కావడానికి మూడేళ్ల ముందే ఇది జరిగింది. అప్పటికి ఆమె ఇటాలియన్ పౌరసత్వాన్ని కలిగివున్నారు. ఆ సమయంలో గాంధీ కుటుంబం సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నాటి ప్రధాని ఇందిర అధికారిక నివాసంలో ఉండేది. ఆ చిరునామాలో నమోదు చేసుకున్న ఓటర్లుగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ,మేనకా గాంధీ పేర్లున్నాయి. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను సవరించారు. ఈ సవరణ సమయంలో, సోనియా గాంధీ పేరు పోలింగ్



స్టేషన్ 145లో సీరియల్ నంబర్ 388లో జతచేశారు. అయితే ఆమె పౌరసత్వం విషయంలో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన దరిమిలా ఆమె పేరు జాబితా నుండి తొలగించారు. 1983లో జరిగిన ఓటర్ల జాబితాల సవరణలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 140లోని సీరియల్ నంబర్ 236లో నమోదయ్యింది. ఇది 1983 జనవరి ఒకటిన జరిగింది. ఆమెకు 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం లభించిందని మాల్వియా తెలిపారు. భారత పౌరసత్వం లేకుండానే సోనియా గాంధీ పేరు రెండుసార్లు ఓటర్ల జాబితాలోకి ప్రవేశించిందని ఆయన ఆరోపించారు.

# అమితాబ్ పరువు తీస్తోంది.. సిగ్గులేని మనిషి : జయపై కంగన ఫైర్

సమాజ్‌వాదీ పార్టీ , రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్‌పై హిమాచల్ ప్రదేశ్‌లోని మండికి చెందిన బీజేపీ ఎంపి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని బచ్చన్ తోసేస్తున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో కంగనా ఆమెపై తీవ్ర విమర్శలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జయాబచ్చన్ వీడియోను షేర్ చేస్తూ ఇలా కామెంట్ చేసింది. "అత్యంత చెడిపోయిన, విశేషాధికారం కలిగిన మహిళ" అని అంటూ విమర్శలు గుప్పించింది. అంతేకాదు భర్త అమితాబ్ బచ్చన్ మర్యాదను మంట గలుపుతోందంటూ వ్యాఖ్యానించింది. "ఆమె అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను/అర్థంలేని తనాన్ని సహించారు. సమాజ్‌వాదీ పార్టీ కోడిపుంజులా పందెంకోడిలా, ప్రవర్తిస్తోందంటూ ఎద్దేవా చేస్తే, ఎంత అవమానం, సిగ్గుచేటు" అని కంగనా మండిపడింది. ప్రస్తుతం కంగనా వ్యాఖ్యలు నెట్టింట చర్చకు దారి తీశాయి. గతంలో జయాబచ్చన ఇలాంటి విమర్శలొచ్చిన సందర్భంలో కంగనా వెనకేసుకొచ్చింది. నిజం చెప్పాలంటే..ఆమె కోపిష్టిమనిషే కానీ అదే సమయంలో ఆమె గొప్ప వ్యక్తి అంటూ జయాను తెగ పొగిడేసింది. 1970లలో ఆమె సినీరంగంలో రాణించారని, సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన మహిళల్లో ఒకరు అంటూ జయను కంగనా ప్రశంసించింది. సెల్ఫీ కోసం ఆశతో వచ్చిన అభిమానిని తోసేసి ఏం



చేస్తున్నావ్ (క్యా కర్ రహే హై ఆప్?) అంటూ ఆగ్రహం? వ్యక్తం చేసి పక్కకు నెట్టేశారు.దీంతో సదరు వ్యక్తి సారీ చేప్పారు. ఈ అనూహ్య పరిణామానికి అక్కడున్నవారంతా హతాశులైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట్ హల్‌చల్ చేసింది. సింపుల్‌గా సెల్ఫీ వద్దు అంటే సరిపోయేది.. కానీ అతణ్ణి చేత్తో నెట్టివేయడం దారుణం అంటున్నారు. కొంతమంది యాటిట్యూడ్ అంటూ జయాబచ్చన్‌ను విమర్శించగా, మరి కొందరు జయ ప్రవర్తనను సమర్థించారు కూడా.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..

నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యుకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?.. స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే వెర్రిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.




ఊహకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..
హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రొయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రొయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..
ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట. దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట. అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

## నా ప్రాణానికి ప్రమాదం..



వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరపు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత ఆర్ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్వింద్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు. రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్యకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



**ఇంటర్నెట్ డెస్క్:** పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

## స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్‌కు షాక్ ఇచ్చిన విద్యార్థిని.. ఆమె ఏం చేసిందంటే?



చెన్నై: యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న తమిళనాడు గవర్నర్‌కు విద్యార్థిని షాక్ ఇచ్చింది. వేదికపై ఉన్న ఆయనను దాటి వెళ్లింది. గవర్నర్ చేతుల మీదుగా కాకుండా వైస్ ఛాన్సలర్ నుంచి డిగ్రీని అందుకున్నది. డీఎంకే నేత భార్య అయిన ఆ విద్యార్థిని చర్యకు సంబంధించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బుధవారం తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం (ఎంఎస్‌యు) 32వ స్నాతకోత్సవ వేడుక జరిగింది. గవర్నర్ ఆర్ఎన్ రవి నుంచి డిగ్రీలు అందుకునేందుకు విద్యార్థినులు బారులు తీరారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టా స్వీకరించారు. కాగా, విద్యార్థిని జీన్ జోసెఫ్ అందరిని ఆశ్చర్యపరిచింది. వేదికపై ఉన్న గవర్నర్ రవిని దాటి ముందుకు వెళ్లింది. ఆయన చేతుల మీదుగా కాకుండా గవర్నర్ పక్కన ఉన్న వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీ పట్టా స్వీకరించింది. ఆ తర్వాత గవర్నర్ వైపు తిరిగి ఆయనకు ధన్యవాదాలు చెప్పింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య పెండింగ్ బిల్లులతోపాటు పలు అంశాలపై విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో డీఎంకే నాగర్‌కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్య అయిన పీహెచ్డీ విద్యార్థిని జీన్ జోసెఫ్ ఇలా వ్యవహరించింది. గవర్నర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకునేందుకు ఆమె తిరస్కరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎలక్షన్ కావొచ్చు



-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల, ఒంటి మిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్భలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే

**పులివెందులలో జరిగింది ఎన్నిక అంటారా?**

పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం , అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుంటాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ - 12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు..ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారు.

**ఒక్కో ఓటర్‌కు ఒక్కోరౌడీని దింపారు**

పోలీసులు పచ్చ చొక్కాలేసుకున్నారు. ప్రతీ బూత్ లో 400 లకు పైగా టీడీపీ రౌడీలు తిష్ట వేశారు. ఒక్కో ఓటరుకి ఒక్కో రౌడీని పెట్టారు. మంత్రి సవిత మనుషులు ఎర్రబల్లిలో తిష్ట వేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి , ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మనుషులు పోలింగ్ బూత్ లలో తిష్టవేశారు. బిటెక్ రవి పులివెందుల రూరల్ ఓటరు కాదు. కానీ కనంపల్లిలో తిష్టవేసి దౌర్జన్యం చేశాడు. ఓట్లు వేసేందుకు వెళ్లిన వారిని కొట్టి..వారి స్లిప్పులను లాగేసుకున్నారు. ఆ స్లిప్పులతో వాళ్లు ఓట్లేసుకున్నారు. టిడిపికి ఓటేసేవాడైతేనే పోలింగ్ కేంద్రంలోకి వెళ్లనిచ్చారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలోనే దొంగ ఓట్లు వేశారు. జమ్మలమడుగు నుంచి వచ్చిన టిడిపి నేతలు పులివెందులలో ఓట్లేశారు. ఇవాళ జరిగే రీపోలింగ్ లో కూడా దొంగఓట్లు వేశారు. అన్యాయమని ప్రశ్నిస్తే పోలీసులు తరిమితరిమి కొట్టారు. మహిళ ఏజెంట్లను కూడా ఇబ్బంది పెట్టారు. టీడీపీ వాళ్లు వందల మంది ఒకేచోట ఉన్నా.. షామియానాలు వేశారు.

**పోలీసులు.. పచ్చ చొక్కా వేసుకోవాల్సిందే!**

ఏరికోరి పోలీసులను నియమించుకున్నారు. పచ్చచొక్కాలు వేసుకుని పోలీసులు టిడిపికి పనిచేశారు. డీఐజీ కోయ ప్రవీణ్ .. టీడీపీ మాజీ ఎంపీ సమీప బంధువు. పచ్చ చొక్కా వేసుకున్న డిఐజి కోయ ప్రవీణ్ పర్యవేక్షలో ఈ ఎన్నిక జరిపారు. చంద్రబాబు మాట వినకపోతే డిజి స్థాయి అధికారులైనా ఇబ్బంది పడాల్సిందే. పీఎస్.ఆర్ ఆంజనేయులు,సునీల్ కుమార్,విశాల్ గున్నీల పై కేసులు పెట్టారు ..కొందరిని అరెస్ట్ చేశారు. ఈ డీఐజీ మాఫియా రింగ్ లీడర్. బెల్ట్ షాపుల కలెక్షన్ల నుంచి పర్మిట్ రూమ్ లు , ఇసుక,మట్టి,క్వార్జ్, సిలికా, పేకాట శిభిరాలకు అనుమతి వరకూ అంతా డిఐజినే చూసుకుంటున్నాడు. ఈ కలెక్షన్లలో వాటాలను చంద్రబాబు,చినబాబు,ఎమ్మెల్యేలకు పంచుతున్నాడు. ఇలాంటి డీఐజీ పర్యవేక్షణలో ఎన్నికలు జరిపించారు

**వైఎస్సార్‌సీపీ వాళ్లే లక్ష్యంగా..**

ఉదయం 4 గంటల నుంచే టిడిపి వాళ్లు పోలింగ్ బూత్ లను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పులివెందుల టౌన్ లో ఉన్న అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన టిడిపి నేతలు రెచ్చిపోయారు. మోట్నూతల పల్లిలో పోలింగ్ బూత్ లకు 2 కిలోమీటర్ల దూరంలోనే ఓటర్లను అడ్డుకున్నారు. ఎర్రబల్లి గ్రామంలో బూత్ లోనికి రాకుండా అడ్డుకున్నారని ఓటర్లే చెబుతున్నారు. కనంపల్లి సర్పంచ్ రామాంజనేయులు ఇంటికి వెళ్లి పోలీసులు గన్ తో బెదిరించారు ఎర్రబల్లిలో రిగ్గింగ్ చేయడానికి వచ్చిన టిడిపి వాళ్లకు పోలీసులే స్వాగతం పలికారు. కనంపల్లిలో పోలింగ్ బూత్ లకు ఏజెంట్లు వెళ్లకుండా బీటెక్ రవి తమ్ముడు భరత్ అడ్డుకున్నాడు. ఓటు వేయనివ్వండని ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకోవాల్సి వచ్చింది. కనంపల్లి ఓటర్లు ఓటు వేయలేకపోయామని ఆవేదన చెందారు. పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌ను ఇంటి నుంచి కూడా బయటికి రానివ్వలేదు. భూపేజ్ రెడ్డి పీఏ సుదర్శన్ రెడ్డికి పులివెందులలో పనేంటి?. పులివెందుల రూరల్ లో ఎన్నికలు జరుగుతుంటే టౌన్ లో ఉన్న అవినాష్ రెడ్డి ఆఫీస్ కు వెళ్లి డిఐజి హడావిడి చేశాడు. పులివెందులలో డీఎస్పీ "కాల్చిపడేస్తా నాకొడకా" అని వైఎస్సార్‌సీపీ వాళ్లను బెదిరించాడు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఒంటిమిట్టలో పోలింగ్ బూత్ లో రౌడీయిజం చేశాడు. రాయచోటి ఎమ్మెల్యే,మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఒంటిమిట్టలో ఏం పని?

**చంద్రబాబుకి ఇదే హెచ్చరిక**

ప్రజలు ఓటేస్తారనే నమ్మకం నీకుంటే ఎందుకు ఇలాంటి పనులు చేయడం చంద్రబాబు. ప్రజలు నీకు ఓటు వేయరనే ఇలా దిగజారిపోయావు?. గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా ఇలానే చేశాడు. నంద్యాలలో గెలిచి సంకలు గుద్దుకున్నాడు. ఏడాదిలోనే నంద్యాలలో గెలిచాం. రాష్ట్రవ్యాప్తంగా టిడిపిని భూ స్థాపితం చేశాం. కళ్లుమూసి తెరిచేలోగా ఏడాదిన్నర గడిచిపోయింది. మరో మూడున్నరేళ్లు కూడా అలానే గడిచిపోతుంది. ప్రజాస్వామ్యం చేజారిపోతే నక్సలిజం పుడుతుంది. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి జరిగిన రెండు ఎన్నికలను రద్దు చేయండి. చంద్రబాబు తప్పుడు పునాదులకు బీజం వేస్తున్నారు. రేపు ఇదే మీకు చుట్టుకుంటుంది. చంద్రబాబు జీవితానికి ఇదే చివరి ఎన్నిక కావొచ్చు. కృష్ణారామా.. అనుకుంటూ ఇప్పటికైనా మార్పు తెచ్చుకో.

**మీడియా ప్రతినిధి: ఎన్నిక రద్దు కోరతారా?**

ఇలా జరిగేవాటికి ఎన్నికలు జరపడం ఎందుకు?. అసలు రాష్ట్ర ఎన్నికల సంఘం డమ్మీగా మారింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తులు, వ్యవస్థలు దిగజారిపోయారు. కచ్చితంగా ఈ ఎన్నికను కోర్టుల్లో సవాల్ చేస్తాం. మా అభ్యర్థులిద్దరినీ అందుకే పిలిపించాం. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో.. ప్రజాస్వామ్యబద్ధంగా ఈ రెండు ఉప ఎన్నికలు జరిపించాలని కోర్టులను కోరతాం.

మీడియా ప్రతినిధి: ఓట్ చోరీ పేరిట ఇండియా బ్లాక్ చేపట్టిన ర్యాలీకి దూరంగా ఎందుకు ఉన్నారు?

ఓట్లు చోరీ అయ్యాయని మాట్లాడే రాహుల్ గాంధీ ఏపీ గురించి ఎందుకు మాట్లాడడు. ఎన్నికలకు సంబంధించి దేశంలోనే 12.5 శాతం తేడా ఉన్నది ఏపీలో మాత్రమే. అంటే.. పోలింగ్ నాటికి-కౌంటిగ్ నాటికి 48 లక్షల ఓట్లు పెరిగాయి. ఎలా?. ఏపీ కాంగ్రెస్ ఇంఛార్జి మాణికం ఠాకూర్ ఏరోజైనా చంద్రబాబు గురించి మాట్లాడాడా?. కానీ, నా గురించి మాట్లాడుతున్నాడు. ఏపీలో జరుగుతున్న అక్రమాల పై ఏరోజైనా మాట్లాడాడా?. కాంగ్రెస్ అధిష్టానంతో చంద్రబాబు టచ్‌లో ఉన్నారు. రేవంత్ ద్వారా రాహుల్ గాంధీకి టచ్‌లో ఉన్నారు. ఏపీలో ఎన్నో స్కామ్‌లు జరుగుతున్నాయి. అమరావతి నిర్మాణం పెద్ద స్కాం. పీపీఏల్లో కూడా అక్రమాలు జరుగుతున్నాయి. వీటి గురించి కాంగ్రెస్ ఎందుకు మాట్లాడడం లేదు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

**ఏపీలోనే భారీ ఓట్ల చోరీ.. అయినా రాహుల్ గాంధీ మాట్లాడరేం?**

ఓట్ చోరీ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూటి ప్రశ్నను సంధించారు. దేశంలో అత్యధికంగా ఓట్ల గోల్‌మాల్ జరిగింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనేనని.. అలాంటిది రాహుల్ గాంధీ ఏపీ గురించి ఎక్కడా ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారాయన. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పులివెందుల, ఒంటిమిట్ట అక్రమ ఎన్నికలపై వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంలో ఓట్ల దొంగతనం వ్యవహారంపై ఇండియా కూటమికు మద్దతు గురించి జగన్‌కు మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన స్పందిస్తూ.. గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగకముందు.. జరిగిన తర్వాత ఉన్న ప్రకటించిన ఓట్లకు.. లెక్కించిన ఓట్ల సంఖ్యకు సమారు 12.5శాతం వ్యత్యాసం ఉంది. ఆ మొత్తం 48లక్షల ఓట్లు. అంటే దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో అత్యధికంగా ఓట్ల చోరీ జరిగింది. మరి ఓట్ల చోరీ గురించి అవకతవకలు జరిగాయని అంటున్న రాహుల్ గాంధీ.. దీని గురించి ఎందుకు మాట్లాడడం లేదు. ఎందుకు?.. ఎందుకంటే.. రేవంత్ ద్వారా చంద్రబాబు కాంగ్రెస్ అధిష్టానంతో టచ్‌లో ఉన్నారు. చంద్రబాబుతో రాహుల్ గాంధీ హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారు. అందుకే చంద్రబాబు గురించి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాకూర్ ఒక్క కామెంట్ కూడా ఎందుకు చేయరు?. ఏపీలో ఎన్నో స్కాంలు జరుగుతున్నాయి. వాటిని కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించదు అని వైఎస్ జగన్ అన్నారు. ఇదే విషయాన్ని ప్రెస్‌మీట్ అనంతరం జాతీయ మీడియా చానెల్‌తో మాట్లాడుతూ జగన్ వివరించారు. ఓట్ల గోల్‌మాల్‌పై మేం గతంలో కోర్టుకు వెళ్లాం. ప్రత్యేకించి ఒంగోలు ఓటింగ్ విషయంలో న్యాయ పోరాటం చేశాం అనే సంగతిని జగన్ గుర్తుచేశారు. అలాగే.. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 2013 నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, నాలుగోసారి అదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారని, ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు? అని రాహుల్ గాంధీని వైఎస్ జగన్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో, అలాగే ఆ తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓట్ల చోరీ జరిగిందని, ఇందుకు బీజేపీకి ఈసీ సహకరించిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగిన సంగతి తెలిసిందే. ఇది కేవలం ఎన్నికల కుంభకోణం మాత్రమే కాదని.. ప్రజాస్వామ్యానికి జరిగిన అతిపెద్ద ద్రోహం అంటూ పోరాటానికి సిద్ధమంటూ ప్రకటించారాయన.

# అల్పపీడనం.. భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించిన మంత్రి అనిత. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొ నేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి. వర్ష ప్రభావ ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి. పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలు నేపథ్యంలో విపత్తుల సంస్థ కార్యలయం నుంచి కోస్తా జిల్లాల కలెక్టర్లు, ప్రభుత్వ లైన్ డిపార్టమెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి.జయలక్ష్మి, డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎస్డీఆర్ఎఫ్ ఐజి రాజకుమారి, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్, ఐఎండి అమరావతి డైరెక్టర్ స్టెల్లా, ఎపిఎస్డీఎంఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, అధికారులు పాల్గొన్నారు. అల్పపీడనం రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని దీని ప్రభావంతో రేపు ఉత్తరాంధ్ర, మధ్యకోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని హెూంమంత్రి ఆదేశించారు. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి వాతావరణ వివరాలు స్వయంగా పరిశీలించారు. ఆదివారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు.అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. జిల్లాల్లోను కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అధికారులు వర్ష ప్రభావ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను



ఆదేశించారు. ప్రకాశం బ్యారేజి వద్ద వరద ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.44,638 క్యూసెక్కులు ఉందని రేపటికి మొదటి హెచ్చరిక వరకు చేరుతుందని గరిష్టంగా 4%-%4.5 లక్షల క్యూసెక్కులు చేరవచ్చుని ప్రభావిత బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లా అధికారులు నదీపరివాహక లోతట్టు ప్రాంతప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. వాగులు, కాలువలు, కల్వర్టర్లు పొంగుతున్నందున ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి అనిత పేర్కొన్నారు. బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగ్స్, పడిన చెట్లను వెంటనే తొలగించాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలు హెూర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు,గోడలు, చెట్ల వద్ద ఉండరాదని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాల్లోని వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల జిల్లా కలెక్టర్లు ముందస్తుగా తీసుకున్న చర్యలను వివరించారు. గ్రామ సచివాలయాల్లో 24/7 అధికారులను అందుబాటులో ఉంచామని ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లు తెలిపారు. గుంటూరు,బాపట్ల కలెక్టర్లు మాట్లాడుతూ వాగులు పొంగడంతో వరదలో చిక్కుకున్న వారిని రెస్క్యూ చేశామని మంత్రికి వెల్లడించారు. ఇసుక బ్యాగ్లలు, నిత్యవసర వస్తువులు వంటివి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

## ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే

-మొదటిపేజీ తరువాయి

ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కే.విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సీఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు. ఈ ఏడాది మార్చి- ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్ కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్ స్వాపింగ్ లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి వ్యయం పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్ కు రూ.5-6 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు పట్టుకుంది

-మొదటిపేజీ తరువాయి

పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. "గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారు" అని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు.

## మోడీ తర్వాత ఎవరు...

-మొదటిపేజీ తరువాయి


75 ఏళ్లు తప్పనిసరి కాదని బీజేపీ అంటోంది. విపక్షాలు మాత్రం ఆర్ఎస్ఎస్ నిబంధనలు గుర్తు చేస్తున్నాయి. కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక వ్యవస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. ఈ విషయంలో బీజేపీ సిద్ధంగా ఉందా? విపక్షాల్లో మోదీకి సమానమైన నాయకుడు ఉన్నాడా?నరేంద్ర మోదీ దేశవ్యాప్త ఆకర్షణ, రాజకీయ వ్యూహం, జనసామాన్యంతో సంబంధం కలిగి ఉండే సామర్థ్యం వంటి లక్షణాలతో బీజేపీకి తిరుగులేని నాయకుడిగా నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వం బీజేపీకి అఖండ విజయాలను అందించింది. అయితే, బీజేపీలో మోదీ స్థాయి నాయకత్వాన్ని అందించగల నేతలు లేరనే వాదన బలంగా వినిపిస్తోంది. అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ వంటి నాయకులు ఉన్నప్పటికీ, వారెవరూ మోదీ జాతీయ ఆకర్షణ లేదా ఓటర్లను ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం కలిగి లేరని విశ్లేషకులు భావిస్తున్నారు. అమిత్ షా రాజకీయ వ్యూహకర్తగా బలమైన నాయకుడు, కానీ మోదీ స్థాయి జనాదరణ లేదు. యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌లో బలమైన నాయకుడు, కానీ జాతీయ స్థాయిలో ఆయన ప్రభావం పరిమితం. నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ సీనియర్ నాయకులైనప్పటికీ, వారు జాతీయ నాయకత్వానికి అవసరమైన ఆకర్షణను ప్రదర్శించలేకపోతున్నారు. మోదీ నాయకత్వం బీజేపీని ఒక వ్యక్తి కేంద్రీకృత పార్టీగా మార్చిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చెప్పినట్లు, "మోదీ లేకపోతే బీజేపీకి 150 సీట్లు కూడా రావు" అనే వ్యాఖ్య ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. బీజేపీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పటికీ, మోదీ స్థాయి నాయకుడు లేకపోతే ఆ పార్టీ ఓటర్లను ఆకర్షించడంలో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.విపక్షాల్లోనూ మోదీకి సమానమైన జాతీయ నాయకుడు కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తున్నప్పటికీ, ఆయనకు కాంగ్రెస్ కూటమిలోనే పూర్తి మద్దతు లేదు. మమతా బెనర్జీ వంటి కీలక నాయకులు రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. రాహుల్ గాంధీ తనను తాను బలమైన నాయకుడిగా నిరూపించుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఆయన ఆలోచనా విధానం, కుల?మత రాజకీయాలపై దృష్టి సారించడం వంటివి బీజేపీ వ్యూహాలకు ఎదురు నిలవలేకపోతున్నాయి. మోదీ కంటే మెరుగైన పాలన అందిస్తానని నిరూపించడంలో రాహుల్ వెనుకబడి ఉన్నారు. ఇక విపక్షాల్లో ఇతర నాయకుల విషయానికి వస్తే అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లేదా ఇతర ప్రాంతీయ నాయకులు, జాతీయ స్థాయిలో మోదీకి సవాలు విసిరే స్థాయి ఆకర్షణ లేదా సంస్థాగత మద్దతు కలిగి లేరు. ఈ నేపథ్యంలో, మోదీ రిటైర్మెంట్ తీసుకున్నా, విపక్షాల నుంచి బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వం లేకపోవడం దేశ రాజకీయాల్లో నాయకత్వ సంక్షోభాన్ని సూచిస్తోంది.బీజేపీలో 75 ఏళ్ల తర్వాత రిటైర్మెంట్ అనే అప్రకటిత నియమం గతంలో అద్వానీ, ఉమా భారతి, వెంకయ్య నాయుడి వంటి నాయకులపై వర్తింపజేయబడింది. అయితే, ఈ నియమం బీజేపీ రాజ్యాంగంలో లేదు. మోదీ రిటైర్మెంట్‌పై బీజేపీలో ఎటువంటి చర్చ జరగడం లేదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన "75 ఏళ్లు దాటితే సేవలు చాలు" అనే వ్యాఖ్య విపక్షాల్లో చర్చను రేకెత్తించినప్పటికీ, బీజేపీ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. రాజకీయ విశ్లేషకులు మోహిసినా కిద్వాయ్ చెప్పినట్లు, మోదీ స్వయంగా తప్పుకోకపోతే బీజేపీలో నాయకత్వ మార్పు చర్చకు రాదు. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో బలమైన నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్నారు. ఈ కారణంగా, మోదీ రిటైర్మెంట్ కోరుకునేవారు చాలా తక్కువ. ఎన్డీఏ మిత్రపక్షాలు, ముఖ్యంగా టీడీపీ, మోదీని సరైన సమయంలో ఉన్న సరైన నాయకుడిగా అభివర్ణిస్తున్నాయి.కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక సంస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. మోదీ ఈ విషయంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. ఆయన తన స్థాయి నాయకత్వాన్ని అందించగల వారసుడిని సిద్ధం చేయలేకపోయారని ఆరోపణలు ఉన్నాయి. బీజేపీలో ఇతర నాయకులు ఎదగకుండా చేయడం లేదా ఆ స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించకపోవడం వల్ల మోదీ తర్వాత శూన్యత తలెత్తే అవకాశం ఉంది. ఇదే సమస్య విపక్షాల్లోనూ కనిపిస్తోంది, ఎందుకంటే వారు కూడా మోదీకి సమానమైన నాయకుడిని అందించలేకపోతున్నారు

# సంపాదకీయం

## పొదుపుకు పిసినారితనానికి తేడా!

ధనం మూలం ఇదం జగత్ – ప్రపంచం ధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదు కాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరో ఎత్తు. ఎంత సంపాదించామన్నదాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చు చేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖ సంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏట 14 ఆగష్టున "జాతీయ ఆర్థిక అవగాహన దినం" లేదా "నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే" పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినపుడు వారు 'గల్ల గురిగి'లో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటివారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసిన ధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలు ఉన్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి వాడడం, సనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది, రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు. కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పిలట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నపుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచకపోవడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలి నాళ్ల నుంచే పొదుపు మార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, స్వంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. 'తెలియక పోవడం తప్పు కాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు' అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి, మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు,:కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. మన పిల్లలకు విద్యతో పాటు మంచి అలవాట్లు, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసం, కనీస కంప్యూటర్ పరిజ్ఞానం, ఆర్థిక అక్షరాస్యత లాంటి అంశాలను తప్పనిసరిగా నేర్పించడా నేటి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయుల బాధ్యత అని మరువరాదు. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ–వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.

# భారత స్వాతంత్ర్య చట్టం 1947



పొట్ట కోటికోసం, సుగంధ ద్రవ్యాల వ్యాపారార్థం 1498లో వాస్కోడగామా కాలికట్ లోని కోజికోడ్ ఓడ రేవులో కాలూనినది మొదలు ఐరోపా వర్తకుల రాకపోకలు భారత ఉప ఖండంలో ప్రారంభమైనాయి. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ నేతృత్వంలోని బ్రిటీష్ సైన్యం బెంగాల్ నవాబుపై విజయం సాధించ టంతో, భారత దేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ప్రారంభమైంది. 1773 రెగ్యులేటింగ్ చట్టం, 1784లో చేసిన ఇండియా చట్టం, 1833 చార్టర్ చట్టం మెదలైన చట్టాలు భారతదేశంలో బ్రిటీష్ అధికారాన్ని సుస్థిరం చేశాయి. 1849 పంజాబ్ ఆక్రమణ తరువాత అనేక చిన్నచిన్న తిరుగుబాట్లు, అనంతరం 1857 సిపాయిల తిరుగుబాటు ఫలితంగా, బ్రిటీష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దు చేసి విక్టో రియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రా యిని నియమించారు. ఈ విధంగా భారతదేశం నేరుగా బ్రిటీష్ పాలనలోకి వచ్చింది. 90 ఏళ్ల స్వాతంత్ర్య పోరాట క్రమాల అనంతరం చివరి బ్రిటీష్ గవర్నర్ జనరల్ అయిన విస్కౌంట్ లూయిస్ మౌంట్ బాటెన్ 1947 జూన్ 3 న బ్రిటీష్ ఇండియాని లౌకిక భారత దేశం గాను, ఇస్లామిక్ పాకిస్తాన్ గాను విభజిస్తున్నట్లు ప్రకటిం చారు. 1947 ఆగస్టు 14న పాకిస్తాన్, 1947 ఇవ్వబడుతుంది. ఆగస్టు 15 న భారత దేశం స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది బ్రిటిషు ఇండియాను భారతదేశం, పాకిస్తాన్ అన్న రెండు స్వతంత్ర డొమినియన్లుగా విభజించేందుకు యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంటు చేసిన చట్టం. జూలై 18, 1947న ఈ చట్టం రాజ సమ్మతి పొందింది. సంప్రదింపుల అనంతరం జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్ బాయి పటేల్, ఆచార్య కృపలానీ ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ, మహమ్మద్ అలీ జిన్నా, లియాఖత్ అలీ ఖాన్, అబ్దుల్ రబ్ నిష్తార్ ప్రాతినిధ్యంలోని ముస్లిం లీగ్, సిక్కుల ప్రతినిధిగా సర్దార్ బల్దేవ్ సింగ్లతో గవర్నర్ జన రల్ ఆఫ్ ఇండియా లార్డ్ మౌంట్ బాటన్ ఒప్పందానికి వచ్చాక, భారత స్వాతంత్ర్య అనుకూలుడైన బ్రిటీష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ ప్రభుత్వం, భారత గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ కలిసి చట్టాన్ని తయారు చేశారు. అధికార బదిలీ కోసం సంప్రదింపులు చేసేందుకు వచ్చిన క్యాబి నెట్ మిషన్ సమైక్య భారత సమాఖ్య ప్రతిపాదన (మే 16 ప్రతిపాదన)కు కాంగ్రెస్, ముస్లింలీగ్ ల ఆమోదం లభించింది. కానీ కేబినెట్ మిషన్ సభ్యుడు క్రిప్స్ ఎవరికి అనుకూలమైన నిర్వచనం వారికి చెప్తూ ఆమోదం పొందడంతో వారు వెళ్ళగానే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ ప్రసంగిస్తూ, దాన్ని పూర్తిగా తిరస్కరిం చాడు. దాంతో ఆగ్రహించిన ముస్లిం లీగ్ నాయ కుడు జిన్నా ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపుతో హింసాత్మకమైన మలుపుతో కాంగ్రెస్, బ్రిటిషు ప్రభుత్వాలపై ఒత్తిడి వచ్చింది. ఈ నేపథ్యంలో దేశాన్ని సమాఖ్యగా ఉంచే మే 16 ప్రతిపాదన, పూర్తి బెంగాల్, పూర్తి పంజాబ్ లతో పాకిస్తాన్ విభజించి ఏర్పరిచే జూన్ 16 ప్రతిపాదనకు మధ్యగా మరో ప్రణాళికను ముందు సివిల్ సర్వెంట్ వి.కె.మీనన్ తయారు చేశారు. దీని ప్రకారం బ్రిటిషు ఇండియా... భారత దేశం, పాకిస్తాన్లుగా విభజన అవుతుంది. అలాగే బెంగాల్, పంజాబ్ ప్రావిన్సులు కూడా విభజితమై, ముస్లింలు ఎక్కు వగా ఉన్న ప్రాంతాలు పాకిస్తాను, హిందువుల సంఖ్యాధిక్యత ఉన్న ప్రాంతాలు భారతదేశానికి లభిస్తాయి. ఇది మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందింది. బ్రిటీష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ 1947 ఫిబ్రవరి 20న చేసిన ప్రకటన ప్రకారం బ్రిటిషు ప్రభుత్వం బ్రిటిషు ఇండియాకు పూర్తి స్వంత ప్రభు త్వాన్ని కనీసం 1948 జూన్ నాటికి మంజూరు చేస్తుంది. తుది (అధికార) బదిలీ తేదీ నిర్ణయించిన తర్వాత సంస్థానాల భవితవ్యం నిర్ణయమవు తుంది. ప్రధానంగా లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళికగా పేరొందిన బ్రిటిషు ప్రభుత్వం 1947 జూన్ 3న ప్రతిపాదించిన ప్రణాళికలో గల అంశాలు భారత విభజనకు సూత్రాన్ని బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించింది. వారసులుగా వచ్చే ప్రభుత్వాలకు డొమినియన్ స్థాయి ఇవ్వ బడుతుంది. బ్రిటిషు కామన్వెల్త్ నుంచి ఎప్పుడైనా తప్పుకునేందుకు షర తులులేని హక్కు ఉంటుంది. అలా భారత స్వాతంత్ర్య చట్టం 1947 అన్నది జూన్ 3 ప్రణాళికకు అమలు వంటిది. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ ఇండియాను భారత దేశం, పాకిస్తాన్ అనే రెండు కొత్త దేశాలుగా విభ జించడంబీ బెంగాల్, పంజాబ్ ప్రావిన్సుల విభ జించి, రెండు కొత్త దేశాలకు పంపకం చెయ్యడంబీ రెండు కొత్త దేశాలలో గవర్నర్ జనరల్ కార్యాల యాన్ని బ్రిటన్ రాచరికపు ప్రతినిధిగా ఏర్పాటు చేయడంబీ రెండు కొత్త దేశాల రాజ్యాంగ సభలకు పూర్తి శాసనాధికారాన్ని ఇవ్వడంబీ 1947 ఆగస్టు 15 న సంస్థానాలపై బ్రిటీష్ అధికారాన్ని ముగిం చడం. స్వతంత్రంగా ఉండడానికి గాని, ఏదో ఒక దేశంలో చేరడానికి గాని వాటికి ఉన్న హక్కును గుర్తించడంబీ బ్రిటిషు చక్రవర్తి 'భారత చక్రవర్తి' అనే పేరును వాడడాన్ని రద్దు చేయడం (కింగ్ జార్జ్ %ఎ×% రాజు 1948 జూన్ 22 న రాజ ప్రకటన ద్వారా దీన్ని అమలు చేశాడు). సాయుధ దళాల విభజనతో సహా ఉమ్మడి ఆస్తిని రెండు కొత్త దేశాల మధ్య పంపకానికి ఈ చట్టం ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రకారం భారతదేశం, పాకిస్తాన్. రెండు కొత్త డొమినియన్లు భారత సామ్రాజ్యం నుండి. ఉద్భవిస్తాయి. 1947 ఆగస్టు 15 ను విభజన తేదీగా నిర్ణయించారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే లోపు, కొత్త రాజ్యాలను, దాని ప్రావిన్సులనూ భారత ప్రభుత్వ చట్టం 1935కు లోబడి కొత్త డొమినియన్ల ఏర్పాటు ఫలితంగా...హిస్ మెజెస్టీ ప్రభుత్వం కొత్త డొమినియన్లపై అన్ని బాధ్య తలను కోల్పోయింది. భారతీయ రాష్ట్రాలపై హిజ్ మెజెస్టీ ప్రభుత్వం అధికారం ముగిసింది. ఈ చట్టం ఆమోదించే టప్పుడు అమలులో ఉన్న భారతీయ రాష్ట్రాలు, గిరిజన ప్రాంతాలతో ఉన్న అన్ని ఒప్పం దాలూ, ఒడంబడికలూ ముగిశాయి. బ్రిటీష్ క్రౌన్ బిరుదుల నుండి 'భారత చక్రవర్తి' అనే బిరుదు తొలగించబడింది. సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా కార్యాలయం రద్దు అయింది. 1947 జూన్ 4 న, మౌంట్ బాటెన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తద్వారా దేశంలోని 563 కు పైగా ఉన్న భారతీయ సంస్థానాలకు, బ్రిటన్కు మధ్య ఉన్న ఒప్పందం సంబంధాలు ముగిసి పోతాయని, 1947 ఆగస్టు 15న బ్రిటీష్ అధికారం ముగుస్తుందని, క్రొత్త డొమినియన్లలో ఏదో ఒకదానిలో చేరడానికి, లేదా స్వతంత్రంగా ఉండడానికి వారికి స్వేచ్ఛ ఉంటుందని వివరిం చారు. చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ భారత గవర్నర్ జనరల్గా కొనసాగాలని భారత నాయకులు కోరారు. జవహర్లాల్ నెహ్రూ భారత ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ హెూంమంత్రి అయ్యారు. ఆగస్టు 15 నాటికి 560కి పైగా రాచ రిక రాష్ట్రాలు భారత దేశానికి చేరాయి. తర్వాత జమ్మూ కశ్మీర్ 1947 అక్టోబరు 26 న, హైదరా బాద్ రాజ్యం భారత ప్రభుత్వ 1948 సెప్టెంబరు 13 న సైనిక చర్య జోక్యం ద్వారా సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం అయింది.

# సామాజిక సంస్కర్త గోపరాజు లవణం



జి. లవణం లేదా లవణంగా సుపరిచితులు అయిన గోపరాజు రామచంద్ర లవణం (10 అక్టోబర్ 1930 – 14 ఆగష్టు 2015)... గోరా గా ప్రసిద్ధి చెందిన గోపరాజు రామచంద్ర రావుకు లవణం పెద్ద కుమారుడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన ఆయనకు లవణం అని పేరు పెట్టారు. తొమ్మిది మంది సంతానం కాగా, గోరా తన కుమారులకు వారు పుట్టినప్పటి ప్రపంచ, దేశ పరిస్థితులకు అద్దం పడుతూ విలక్షణమైన పేర్లు పెట్టాడు. ఉప్పు సత్యాగ్రహం సాగుతున్న కాలంలో పుట్టిన కుమారునికి లవణం అని, భారతీయులు ఛట్ట సభల్లో నిలిచి గెలిచిన కాలంలో పుట్టిన కొడుక్కు విజయం: అని, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పుట్టిన కుమారులకు సమరం, నియంత అని, తొమ్మిదవ సంతానానికి నవ్ అని పేర్లు పెట్టారు. గాంధీ ఇర్విన్ ఒడంబడిక సందర్భంలో పుట్టిన అమ్మాయికి మైత్రి అని, మరో కుమార్తె పేరు మనోరమ అని పెట్టారు. లవణం తండ్రి బాటలో నడిచాడు. లవణం భారతీయ సామాజిక సంస్కర్త. గాంధేయవాది, హేతువాది. ఆయన భారతీయ సమాజంలోని అంటరానితనాన్ని తొలగించడానికి పని చేశాడు. ఆయన నాస్తికుడు. ఆయన సతీమణి హేమలత లవణంతో కలిసి సంస్కార్ సంస్థను స్థాపించారు. నాస్తికమార్గం పత్రికల సంపాదకుడుగా పని చేసాడు. లవణం చిన్నతనం లోనే స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్నాడు. 1973లో విజయవాడ హేతువాద సంఘ అధ్యక్షుడిగా నియమితుడు అయినాడు. అస్పృశ్యతా నిర్మూలన కుల నిర్మూలన కోసం కృషిచేశాడు. నవయుగ కవి చక్రవర్తి, పద్మ విభూషణ్ గుర్రం జాషువా యొక్క కుమార్తె హేమలతను మహాత్మా గాంధీ ఆశ్రమంలో వివాహం చేసుకున్నాడు. గాంధేయ విలువలకు కట్టుబడి సామాజిక అభ్యున్నతికి అంకితమై పని చేశాడు. మహాత్మాగాంధీ వ్యక్తిత్వం, వినోబా భావేల ప్రభావంతో, నిరాడంబరంగా ఎలా జీవించాలో వారి నుంచే నేర్చుకున్నాడు. సామాజిక జాగృతికి అనేక విధాల కృషి చేస్తున్న లవణం హేతువాదం, నాస్తిక వాదంపై అనేక గ్రంథాలు రచించాడు. సంఘం, ది ఎథిస్ట్, నాస్తిక మార్గం పత్రికలు లవణం సంపాదకీయంలో వెలువడ్డాయి. భారత నాస్తిక కేంద్రం డైరెక్టర్ గా వ్యవహరించాడు. సమాజంలో వేళ్లూనుకున్న మూఢ విశ్వాసాలు, మత మౌఢ్యానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపాడు. హేమలత, లవణం దంపతులు గొప్ప సంఘ సంస్కర్తలు. సంస్కార్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, నిజామాబాద్ జిల్లాలో జోగిని వ్యవస్థను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో ఉంటూ జిల్లాలో ఎన్నో గ్రామాలను దత్తత తీసుకుని, అనేక సంఘసేవా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న 'జోగినీ' దురాచార వ్యవస్థను, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించి, ప్రజలను చైతన్య పరచి, దురాచారాలను పూర్తిగా నిర్మూలించ గలిగారు. "ప్లాన్ ఇంటర్నేషనల్" వారి ఆర్థిక సాయంతో అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మార్ని రామకృష్ణారావు సలహా మేరకు అక్బర్ నగర్ గ్రామంలో గ్రామస్థుల సహాయంతో ప్రకృతి ఆశ్రమాన్ని 1997 లో ప్రారంభించడం జరిగింది. అయితే 2006 లో సంస్థతో చేసుకున్న 9 సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అయిపోవడం వల్ల వచ్చే రోగులు ఇచ్చే ఆదాయంతో ఆశ్రమం నిర్వహించడం కష్టం అయింది. పల్లెటూరు అవడం, మరియు 5,10 కి మించి రోగులు రాకపోవడం వల్ల ఆశ్రమ నిర్వహణ కష్టమయింది. ఆ సమయంలో లవణం దంపతులు, మార్ని రామకృష్ణారావును కలసి మంతెన సత్యనారాయణ రాజుకు ఆ ప్రకృతి ఆశ్రమం ఉచితంగా 33 సంవత్సరాల లీజు అగ్రిమెంటుతో అప్పగించడం జరిగింది. అలా సంస్కార్ ప్రకృతి ఆశ్రమం అతి తక్కువ ఫీజులతో భారత దేశంలో మరెక్కడాలేనంత తక్కువ ధరలలో వైద్యసేవలందింస్తోంది. నాస్తికత్వం – అభివృద్ధి–చరిత్ర 1978, కోవూర్ జీవితం 1980 తదితర రచనలు చేశాడు. నేను నాస్తికుడిని, దేవుని నమ్మను. పూజించను. ఇతరులు ఎంతోమంది నమ్ముతారు. పూజిస్తారు. ఒకరి భావాలు మరొకరికి నచ్చవు. కొందరు నన్ను వ్యతిరేకిస్తారు. ఇంకొందరు ముఖం మీదనే తిడతారు. అయినా నేను వారి పట్ల ద్వేష భావం పెంచుకోను. పోట్లాటకు, వాదనలకు దిగను నేను స్వతహాగా హాస్య ప్రియుడిని, ఎప్పుడూ సరదాగా ఉండాలనుకునే మనస్తత్వం నాది అని తరుచూ చెప్పుతుండే వాడు. 1991లో అంతర్జాతీయ నాస్తికత్వాన్ని 1980 నుండి 1990 వరకు ప్రోత్సహించి నందుకు లాస్ ఏంజిల్స్ లోని నాస్తికుల యునైటెడ్ నుండి నాస్తికుడు అవార్డు, 2009లో డీనోటిఫైడ్ తెగల సభ్యులకు పునరావాసం మరియు ఉపాధి అవకాశాలను అందించి నందుకు జమ్నాలాల్ బజాజ్ అవార్డు, 2011లో ప్రపంచ శాంతికి మరియు మానవత్వానికి సేవ చేసినందుకు వైష్ణవ సెంటర్ ఫర్ ఎన్లైటెన్మెంట్తో అనుబంధంగా ఉన్న ఇంటర్నేషనల్ సర్వీస్ సొసైటీ నుండి లైఫ్‌ఎమ్ అచీవ్ మెంట్ అవార్డు, 2015లో మానవ హక్కులు మరియు సామాజిక సంస్కరణలను ప్రోత్సహించడానికి ఆయన చేసిన కృషికి హైదరాబాద్ లోని ప్రోబ్ రిసోర్స్ సెంటర్ ఫర్ జర్నలిస్ట్ నుండి అంతర్జాతీయ హ్యూమనిస్ట్ అవార్డు తదితరాలు ఆయనకు లభించాయి. కొంత కాలం ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతూ, 2015, ఆగష్టు 14న విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# భవిత కేంద్రం దివ్యాంగులు స్కూలుకు ప్రింటర్ బహుకరించిన ఇంజరపు దుర్గ బాబు మేరీ దంపతులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** దివ్యాంగుల మధ్య పెళ్లిరోజు జరుపుకుని వారికి అన్నదానం నిర్వహించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 13: జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన టిడిపి ఎస్సీ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఇంజరపు దుర్గ బాబు మేరీ దంపతులు ప్రతి సంవత్సరం వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గత సంవత్సరం తాళ్లూరు జి య్యాన్న ఆలయానికి 25 వేల రూపాయల ఇన్వెర్టర్ బహుకరించారు. తర్వాత సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ సంవత్సరం పెళ్లి రోజు సందర్భంగా జగ్గంపేట భవిత కేంద్రంలోని దివ్యాంగుల స్కూల్ కు 13000 రూపాయల ప్రింటర్ బహుకరించారు. అనంతరం దివ్యాంగుల కు భోజనాలు ఏర్పాటు చేసి వారితో పాటు భోజనాలు చేశారు. ఈ సందర్భంగా దుర్గ బాబు మాట్లాడుతూ ముందుగా మా ఇష్టదైవం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నామని ప్రతి పెళ్లి రోజుకు మా దంపతులం ఆర్భాటాలకు పోకుండా ఏదో సేవా కార్యక్రమం చేయాలని సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ సిబ్బంది అప్పాల పెద్దకాపు, చినబాబు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బుక్కాపురం గ్రామానికి పల్లె వెలుగు ప్రయాణం..



**ఆగస్టు13-08-2025 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )** వింజమూరు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, ఆర్టీసీ చైర్మన్, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,ఆదేశాలతో కదిలిన పల్లె వెలుగు..! బస్సు ప్రయాణం కల నెరవేరిన వేళ పల్లె ప్రజల ఆనందం..! కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించిన, కో క్లస్టర్ ఇంచార్జ్ పాములపాటి మాల్యాద్రి..! వింజమూరు ఆగస్టు 13 వింజమూరు మండలం బుక్కాపురం గ్రామానికి, పల్లె వెలుగు ప్రయాణం కల నెరవేరింది. ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్, సహకారంతో, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, సౌజన్యంతో, ఉదయగిరి, ఆత్మకూరు డిపో మేనేజర్, శివ కేశవ్ యాదవ్, ఆదేశాలతో వింజమూరు టు ఆత్మకూరు వయా బుక్కాపురం మీదుగా, ఉదయం, సాయంత్రం రెండు పర్యాయాలు, గ్రామంలోనికి పల్లె వెలుగు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. బుధవారం అధికారుల ఆదేశాలతో బుక్కాపురం గ్రామానికి చేరుకున్న ఆర్టీసీ బస్సుకు, సర్పంచ్ రసూల్, ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి గ్రామస్తులు పూజల నిర్వహించారు. బస్సును అరటి బోదేలు ,మామిడి తోరణాలతో అలంకరించారు. కో క్లస్టర్ కన్వీనర్ పాములపాటి మాల్యాద్రి కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం లో గ్రామస్తులు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ, వారి కోరిక నెరవేరలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత, ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారికి గ్రామస్తులు, గ్రామ మరియు మండల నాయకుల సహకారంతో విన్నవించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బుక్కాపురం గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారని, తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారికి, చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారికి, డిపో మేనేజర్ శివ కేశవ్ యాదవ్ గారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ బస్సు సౌకర్యం విద్యార్థులకు మాకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని, ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పేరుతో మహిళలందరికీ ఉచిత ప్రయాణం సౌకర్యం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, గడ్డం శ్రీనివాసులురెడ్డి, కామినేని లక్ష్మీనారాయణ బాలకృష్ణ, శ్రీను, మస్తాన్, దొరస్వామి నాయుడు, విజయ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రం లోని 26 జిల్లాల ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ లతో అబ్దుల్ అజీజ్ రివ్యూ.



**ఆగస్టు 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి )** ఇప్పటికే అనేక ఎకరాల ఆక్రమిత భూమిని వెనక్కి తీసుకొచ్చాం. కనీసం 50 శాతం ఆక్రమిత భూమిని వెనక్కి తీసుకురావాలి. ప్రతిభ కనపరిచిన అధికారులను గౌరవించి, సత్కరిస్తాం. షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు. ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆంధ్ర రాష్ట్రంలోని 26 జిల్లాల ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్, జోనల్ అధికారులుగా నియమించిన సూపరింటెండెంట్ లతో నెల్లూరు నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో రివ్యూ నిర్వహించారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, ముస్లిం సమాజ సంక్షేమం, ఆదాయ వృద్ధి, ఉత్పత్తి లు అజెండా గా రివ్యూ సమావేశం సాగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, బోర్డు ఏర్పడిన కొంతకాలంలోనే ఆక్రమణకు గురైన అనేక ఎకరాల భూమిని వెనక్కి తీసుకొచ్చామని, అక్రమణకు గురైన భూమిలో కనీసం 50 శాతం వెనక్కి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన పనితీరును కనపరుస్తున్న పలువురు ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ లను అభినందించారు. జిల్లాల వారీగా, వక్ఫ్ సంస్థల వారీగా వక్ఫ్ బోర్డు కు రావాల్సిన బకాయిల గురించి చర్చించి, బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని అధికారులను సూచించారు. త్వరలో వక్ఫ్ బోర్డ్ తరఫున మొదలు పెట్టబోతున్న స్కిల్ డెవలప్మెంట్, విద్యా పథకంపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతిభ కనబరిచిన అధికారులను గౌరవించి సత్కరిస్తామని తెలిపారు.

# ఆశ వర్కర్ల పోరాటం ఫలించింది






సిఐటియు జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర రెడ్డి

**ప్రజా జ్యోతి పత్తికొండ** ఆశ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం వయోపరిమితి 62 సంవత్సరాలు వెటర్నరీ లీవులు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు గ్రాడ్యుటి 1, 50వేల రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకొని జీవో ఇవ్వడం సంతోష దాకమని కార్మికులు అనేక రకాల పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో జరిగినందుకు ఈ డిమాండ్స్ నెరవేరాయని అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి బావనం నందు ఆశ వర్కర్లు సిఐటియు నాయకులకు అభినందనలు తెలియజేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ యం.రవిచంద్ర డివైఎఫ్ఐ కార్యదర్శి దుగ్గెన్న, పిఎం కాశన్న, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ పావని, సునీత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

తహసిల్దార్ ఎన్.లక్ష్మి లావణ్య




**తాళ్లపూడి, ఆగస్టు13, ప్రజాజ్యోతి న్యూస్** వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో వాయువ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లాలో రానున్న 5 రోజులు అధిక వర్షములు కురిసే అవకాశం ఉన్నందున స్థానిక ప్రజలకు, రైతులకు వీఆర్వో లు అందుబాటులో ఉండాలనీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తహ సిల్దార్ లక్ష్మీ లావణ్య తెలి పారు. తహసీల్దార్ కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మూడు షిఫ్ట్ లలో వీఆర్వో లను డ్యూటీ వేయడం జరిగిందన్నారు. మండలం లో వర్షం కారణంగా సామాన్య ప్రజలకు, రైతులకు, ఇబ్బందులు ఎదురైతే తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7993636666 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు నని తహసిల్దార్ తెలిపారు

## బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

– బద్వేల్ ప్రజాసంఘాల డిమాండ్



**బద్వేల్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి న్యూస్)** నియోజవర్గాలను అభివృద్ధి చేయడం మాని అక్కడ కలుపుతాం ఇక్కడ కలుపుతాం అని ప్రజలను కన్ఫ్యూజన్ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ప్రజాసంఘాల నాయకులు కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం నాడు పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర కేవీపీస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగె వెంకటరమణ,పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు కేశవయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో కలిపే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బద్వేల్ నియోజకవర్గం చైతన్యవంతమైందని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలి తప్ప ప్రజలను కన్ఫ్యూజన్ చేసే ఆలోచన మంచి పద్ధతి కాదని, నియోజవర్గంలో పనులు లేక అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని దీని అభివృద్ధికి కార్యాచరణ చేయాలి తప్ప నియోజకవర్గాన్ని మారుస్తాము అని అనడం కూటమి ప్రభుత్వానికి తగదని వారన్నారు. బద్వేల్ నియోజవర్గాన్ని అన్నమయ్య జిల్లాలో కలిపే ఆలోచనను ఆపుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శికామణి, దళిత నాయకులు ఓ ఎస్వి ప్రసాద్, ఎన్ ప్రసాద్ నడిబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ



**సిద్ధవటం ఆగస్టు 13 ప్రజా జ్యోతి న్యూస్** ఎగువపేటకు కు చెందిన తుమ్మలకుంట వెంకటసుబ్బయ్య ధర్మపత్ని తుమ్మలకుంట పార్వతమ్మ స్వర్గస్తులు కావడం జరిగింది వారి యొక్క కుటుంబాన్ని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యా చెప్పి గట్టి మనసు చేసుకొని ముందుకు సాగాలని ఆమె ఆత్మ ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలని పార్వతమ్మ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## నెల్లూరులో పట్టపగలు నడి బజార్లో మరో దారుణ హత్య



**ఆగస్టు 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** షేక్ లైక్ అనే 30 ఏళ్ల యువకుడిని మూలపేటలోని అలంకార్ సెంటర్లో వెంబడించి నరికి చంపిన దుండగులు నడిరోడ్డుపై ఇద్దరు యువకులు కత్తులతో తరిమి తరిమి లైక్ ను నరికి చంపినట్లు తెలుపుతున్న స్థానికులు దుండగులుకు మృతుడు లైక్ కు పాత కక్షల నేపథ్యంలోని హత్య జరిగి ఉంటుంది అనుమానిస్తున్న పోలీసులు హంతకులు మృతుడు లైక్ స్నేహితులు నూర్, మరో వ్యక్తిగా ప్రాథమిక సమాచారం సేకరించిన పోలీసులు నెల్లూరులో దారుణం చోటుచేసుకుంది. నగరంలోని అలంకార్ సెంటర్లో లైక్ అనే 30 ఏళ్ల యువకుడ్ని అందరూ చూస్తుండగా వెంబడించి తరుముకుంటూ వెళ్లి కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారు. పాత గొడవల నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## కోడూరు బీచ్ రోడ్డుకు మోక్షంపై హర్షం



**ఆగస్టు 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిసి ధన్యవాదములు తెలియజేసిన కోడూరు వేళాంగిణి చర్చి ప్రతినిధులు గుంతలమయంగా మారిన రోడ్డుతో చర్చికి వచ్చే భక్తులతో పాటు పర్యాటకులకు అనేక ఏళ్లుగా ఇబ్బందులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోడూరు బీచ్ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సోమిరెడ్డి రోడ్డు నిర్మాణానికి రూ. 3.85 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల్లో పరిచయం అవసరం లేని పేరు రూప్ కుమార్ యాదవ్



**ఆగస్టు 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నేను గెలవాలి అనుకోకుండా మనం గెలవాలి పది మందికి మంచి జరగాలి అని కష్టపడే అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం... డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ గారికి వారి కార్యాలయం లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల... వర్గం గెలవాలన్నా.... విజయం ఏకపక్షం అవ్వాలన్న... అదృష్టం నమ్ముకుని కాక అలుపెరుగని వ్యూహం తో దూసుకెల్తున్న రూప్ కుమార్ యాదవ్ గారికి మరిన్ని మంచి పదవులు అందుకోవాలని ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాలలోఆగస్టు 13 నుంచి15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు తిరంగా ర్యాలీ.







**పోడూరు, ఆగస్టు 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ,పాలకొల్లు నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలోఈ నెల 13 నుంచి 15 వరకు కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ వారి ఆదేశాలు అనుసరించి హర్ ఘర్ తిరంగా 2025 కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి కృష్ణ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం హార ఘర్ తిరంగా 100 మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థినీ విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది జైహింద్ ,హర్ ఘర్ తిరంగా ,సారే జహాసే అచ్చా, హిందూస్తాన్ హమారా, వందేమాతరం మొదలైన జాతీయ నినాదాలతో ర్యాలీని చేపట్టారు. అదేవిధంగా జాతీయ నినాదాలు ప్లకార్డులను కళాశాల ప్రాంగణంలో నోటీసు బోర్డులలో డిస్ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి యామిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం రామకృష్ణ ,డాక్టర్ వి విజయలక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ జి మహేష్ ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు పి శ్రీనివాసరావు ,బి రామలక్ష్మి, వి శిరీష ,జీడి శ్రీనివాస్, కే. పార్థసారథి ,పీ జోస్న , శ్రీ డి హెప్సీరాణి,యం శిరీష,రోహిత్ ఇతర అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

ఎక్సైజ్ ఎస్సై మల్లికార్జునరావు.




**పోడూరు, ఆగస్టు 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు విద్యార్థుల దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎక్సైజ్ ఎస్సై మల్లికార్జున రావు పిలుపునిచ్చారు. నిసాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆచంట ఎం వి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరావు విద్యార్థుల తో మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత జీవితాలను నిర్వీర్యం చేసే మత్తు పదార్థాలు జోలికి వెళ్లవద్దని హితువు పలికారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని జీవితంలో రాణించాలని కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తును నిర్వీర్యం చేసుకోవద్దని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలైతే వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం శ్యామలాంబ, మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


# పాలకొల్లు గౌతమి డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు





**పాలకొల్లు ఆగస్టు 13 ప్రజాజ్యోతి ప్రతినిధి :** డిప్యూటీ కమిషనర్ ఏలూరు,అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు,డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వారి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ లో భాగంగా బుధవారం పాలకొల్లు గౌతమి డిగ్రీ కళాశాలలో ప్రోహిబిషన్ ఎక్సైజ్, సిఐ మద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గంజాయి నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా గంజాయి,ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా సిఐ మద్దాల శ్రీనివాసు మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాల వలన మానవుల ఆరోగ్యం మరియు మానసిక స్థితి పై కలిగే చెడు ప్రభావాలను సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు కలుగజేస్తాయో అనే అంశంపై మాట్లాడి అవగాహన కల్పించారు.ఇంకా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లితండ్రులు కష్టపడి చదివిస్తున్న విషయాన్ని గుర్తుంచుకుని క్రమశిక్షణ కలిగి కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఎటువంటి చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా, మత్తు పదార్థాలు వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి అనుకున్న లక్ష్యాలకు ఉన్నత చదువు ద్వారా చేరుకోవాలని పేర్కొన్నారు.అలాగే మాదకద్రవ్యాలు విక్రయించిన,నాటు సారా కాచిన, అక్రమ మద్యం తయారు చేసిన,బెల్ట్ షాపులు నిర్వహించిన అటువంటి వారిని పకడ్బందీగా పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని అన్నారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎక్సైజ్ ఎస్.ఐ.మహేష్ మరియు సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా పామిడి లో ఈనెల 17 న తేదీన ఉచిత కంటి చికిత్స శిబిరం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని భావసార క్షత్రియ కళ్యాణమంటపంలో ఈ నెల 17వ తేదీన ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రఖ్యాతి చెందిన అత్యాధునిక నిపుణులు కలిగిన బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు పరిశీలించగలరని తెలిపారు. కంటి జబ్బు కలిగిన వారందరూ శిబిరంలో పాల్గొని కళ్ళను పరిశీలించుకోవాలని ఆయన కోరారు. నిపుణుల పరిశీలనలో ఆపరేషనుకు ఎంపికైన వారిని అదే రోజున ఉచితముగా ఆసుపత్రికి చెందిన బస్సులో తీసుకొనిపోయి ఆపరేషన్ తదనంతరం తిరిగి పామిడికి చేర్చగలరని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్నవారు ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని, తల స్థానం చేసి, శుభ్రమైన దుస్తులు ధరించి మాస్క్ వేసుకొని వచ్చి పాల్గొనాలని తెలిపారు. భోజన వసతి సౌకర్యములో ఆసుపత్రి వారే సమకూర్చుదనని తెలిపారు.

## జడ్పీటిసి ఉప ఎన్నికలలో తెలుగుదేశం నాయకులుగా వ్యవహరించిన పోలీస్ అధికారులు


వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి** కడప జిల్లా, పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో జరిగిన జడ్పీటిసి ఉప ఎన్నికలలో తెలుగుదేశం నాయకులుగా పోలీసు అధికారులు వ్యవహరించడం సరికాదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తుగ్గలి లో తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ పోలీస్ అధికారి తెలుగుదేశం నాయకుడుగా వ్యవహరించడం సరికాదన్నారు. సొంత మండలంలో ఉన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని,ఎక్కడో ఉన్న మంత్రులు విచ్చలవిడిగా పోలి కేంద్రాల్లో తిరుగుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తుంటే వారిని పోలీసులు ఏమాత్రం నియంత్రించలేదన్నారు. రెండు జడ్పీటిసి స్థానాలలో ఓడిపోతామని ఉద్దేశంతో తెలుగుదేశం నాయకులు పోలీసులు ను ఉపయోగించుకుని అక్రమంగా పోలింగ్ కేంద్రాల్లోకి జొరబడి దొంగ ఓట్లు వేయడం సరికాదని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పోలింగ్ కేంద్రాలలో తెలుగుదేశం నాయకులుగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తూర్పు కాపు ఓబీసీలకు రిజర్వేషన్ వర్తింపజేయాలి





– బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహా రావును కోరిన తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర మినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తూర్పుకాపులందరికీ ఓబీసీ రిజర్వేషన్ వర్తించేలా చర్యలు చేపట్టాలని తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ కోరారు. బుధవారం నాడు బీజేపీ జాతీయ అధికారప్రతినిధి, మాజీ రాజ్యసభసభ్యులు జి వి.ఎల్ నరసింహారావును న్యూఢిల్లలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్ని అంశాలను ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఏపి.టి. కె . జె.ఏ.సి రాష్ట్ర చైర్మన్ గిరడా అప్పలస్వామి, ఏపీ. టి . కె.ఎస్.ఎస్ ఓబీసీ సాధనకమిటీ చైర్మన్ పల్లా వెంకటరావు, ఏపీ..టి. కె . జె.ఏ.సి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కలిశెట్టి అచ్చంనాయుడు, ఏపీ. టి . కె.ఎస్.ఎస్ ఓబీసీసాధన కమిటీ సభ్యులు అప్పారావు కలిసి నివేదించారు. ఈ నేపథ్యంలో జి.వి.ఎల్ నరసింహారావు స్పందిస్తూ ఓ.బి.సి రిజర్వేషన్ అంశంపై ఇప్పటికే ఎన్ .సి.బి.సి కమిషన్ భారత ప్రభుత్వానికి తూర్పుకాపు కులానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్ కల్పించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని నివేదిక ఇచ్చిందని తెలిపారు. పార్లమెంట్లో బిల్లు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సంపూర్ణమైన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి మరొమారు పంపించెంచాల్సి ఉందని, ఆ దిశగా ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తూర్పుకాపు కులానికి ఓబీసీ రిజర్వేషన్ అమలు పరిచేలా పార్లమెంట్లో బిల్లు తీసుకోచ్చి తూర్పుకాపు కులానికి న్యాయం జరిగేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు,

## 17న ఉచిత కంటి చికిత్స శిబిరం.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని భావసార క్షత్రియ కళ్యాణ మంటపంలో ఈ నెల 17వ తేదీన ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రఖ్యాతి చెందిన అత్యాధునిక నిపుణులు కలిగిన బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు పరిశీలించగలరని తెలిపారు. కంటి జబ్బు కలిగిన వారందరూ శిబిరంలో పాల్గొని కళ్ళను పరిశీలించుకోవాలని ఆయన కోరారు. నిపుణుల పరిశీలనలో ఆపరేషనుకు ఎంపికైన వారిని అదే రోజున ఉచితముగా ఆసుపత్రికి చెందిన బస్సులో తీసుకొనిపోయి ఆపరేషన్ తదనంతరం తిరిగి పామిడికి చేర్చగలరని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్నవారు ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని, తల స్థానం చేసి, శుభ్రమైన దుస్తులు ధరించి మాస్క్ వేసుకొని వచ్చి పాల్గొనాలని తెలిపారు. భోజన వసతి సౌకర్యములో ఆసుపత్రి వారే సమకూర్చత నని తెలిపారు...

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన సంస్కృత వారోత్సవాలు




**ఆగస్ట్ 13 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత వారోత్సవాల ముగింపు కార్యక్రమం వాగ్వర్ధిని పరిషత్ చెలికాని అన్నారావు సభాభవనం నందు సముదాయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేరళలోని చిన్మయ్ విశ్వ విద్యాపీఠం ప్రో ఛాన్సలర్ ప్రొఫెసర్ పి గీర్వాణి ముఖ్య అతిథిగా హాజరై సంస్కృత గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణ మూర్తి అధ్యక్షత వహించి భారతదేశ జ్ఞాన గమ్యస్థానం సంస్కృతమని అన్నారు. సంస్కృతం ద్వారానే మన భారతీయ సంస్కృతి రక్షించబడుతుంది. ప్రొఫెసర్ రజనీకాంత్ సుక్లా–డీన్, విద్యా వ్యవహారాలు, శ్రీ కె.వి. నారాయణరావు – రిజిస్ట్రార్, ఎన్ఎస్ డాక్టర్ భరత్ భూషణ్ రథ్ – వాగ్వర్ధిని పరిషత్ సమన్వయకర్త డాక్టర్ ప్రదీప్ కుమార్ బాగ్ – వాగ్వర్ధిని పరిషత్ సమన్వయకర్త పాల్గొన్నారు. అధ్యాపక సభ్యులు, బోధనేతర సిబ్బంది సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొక్టర్ ప్రొఫెసర్ సి. రంగనాథన్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొఫెసర్ ఎస్. దక్షిణ మూర్తి శర్మ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. వాగ్వర్ధిని పరిషత్ అదనపు సమన్వయకర్త డాక్టర్ ఉదయన్ వేడుక సభాసంచాలకులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగినది.

# పులివెందుల,ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ రిగ్గింగ్

- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో అధికార పార్టీ టీడీపీ గూండాలు,పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని చంపేశారని వైఎస్సార్సీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో తన నివాసం వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొత్తం పోలీసుల పహారాలో రిగ్గింగ్ జరిగిందని,ఓటర్ల రాజ్యాంగ హక్కులను బహిరంగంగా కాలరాసిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్సీపీ ఏజెంట్లను బలవంతంగా బయటకు తోసివేసి రిగ్గింగ్‌కు మార్గం సుగమం చేశారని ఆయన ఆరోపించారు.ఇళ్ల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, ఓటర్లను భయపెట్టి పోలింగ్ కేంద్రాలకు వెళ్లనివ్వలేదన్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి గూండాలను బస్సులు, లారీలలో తరలించి దొంగ ఓట్లు వేయించారని విమర్శించారు.టీడీపీ నేతలైన పుత్తా లక్ష్మిరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పలు బూత్లలో స్వేచ్ఛగా దొంగ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు.మీడియా ప్రతినిధులపై దాడులు చేసి, రికార్డింగ్‌ను అడ్డుకున్న ఘటనలను ప్రస్తావించారు పులివెందుల మండలంలో పోలీసుల లాఠీచార్జ్, అవమానకర వ్యాఖ్యలు ప్రాంతంలో ఉద్రిక్తతకు దారితీసినట్లు అన్నారు.

**రీపోలింగ్ నిర్వహించాలి..**

పోలింగ్ కేంద్రాల పూర్తి వీడియో రికార్డింగ్‌ను భద్రపరచి ప్రజలకు విడుదల చేయాలని చిరంజీవి నాగ్ డిమాండ్ చేశారు. .ఓటర్లను అడ్డుకున్న,దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇతర ప్రాంతాల నుంచి గూండాలను రప్పించినవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్



చేయాలని కోరారు.కేంద్ర బలగాల ఆధ్వర్యంలో పునః ఎన్నికలు జరపాలన్నారు.ఇది ఎన్నిక కాదు.. ఇది ప్రజాస్వామ్యంపై దాడి. ఓటు హక్కుపై యుద్ధం. చివరికి గెలవాల్సింది ప్రజలేనని, రౌడీలు కాదని తమ్మినేని చిరంజీవి నాగ్ వ్యాఖ్యానించారు

# ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వంపుకు గ్రీన్ సిగ్నల్ ఇరువర్గాల సమ్మతి






**రైతుల పరిహారం, మత్స్యకారుల జెట్టి నిర్మాణంతో సమస్య పరిష్కార దిశగా కలెక్టర్ అడుగులు**

**బాపట్ల ఆగస్టు 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు రైతులు, మత్స్యకారుల సమ్మతితో పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. జెట్టి నిర్మాణం, రిటైనింగ్ వాల్ వంటి శాశ్వత ఏర్పాట్లు చేస్తామని, భూమి కోల్పోయే రైతులకు చట్టబద్ధంగా పరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మత్స్యకారుల జీవనోపాధి రక్షణతో పాటు రైతుల నష్టం పూడ్చాలని కోరారు. సాంకేతికంగా సరైన డిజైన్‌తో సముద్రంలో కనీసం 50 మీటర్ల దూరం వెళ్లేలా ప్రణాళిక చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య ఇరువర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, విభేదాలు రాకుండా చూడాలని కోరారు. సమతౌల్యంతో పరిష్కారం కుదుర్చుకోవాలని సూచించారు. ఎస్పీ తుషార్ డ్యూటీ మత్స్యకారులపై ఉన్న కేసులు రద్దు చేశామని, సంయమనం పాటించాలని సూచించారు. సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్యకార సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి






**గుంతకల్లు ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** బుధవారం స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్ పుస్తకాలు కళాశాల పూర్వ విద్యార్థి డి.చట్టనాథన్ ప్రదానం చేశారు. ఇతను గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఉచిత నోట్బుక్ పుస్తకాలను కళాశాలకు పంపిణీ చేస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఇంకా ఆరు సంవత్సరాలు విద్యార్థుల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తారని ఆయన తెలపడం జరిగింది.ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల రిటైర్డ్ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి. జనార్ధన్ శాస్త్రి పాల్గొనడం జరిగింది.అదే విధంగా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం కన్వీనర్ ఎం.జాకీర్ హుస్సేన్, డాక్టర్ కే.గోపి నాయక్,డాక్టర్ ఆర్.నాగరాజు, మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న

ఏపీ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 13** కొయ్యలగూడెం మండలం పోలవరం నియోజవర్గం మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన అన్నదాన సుఖీభవ కార్యక్రమంలో పోలవరం అన్నదాన సుఖీభవ ఇంచార్జ్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కొయ్యలగూడెం టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ...మేము హామీ ఇచ్చాం నెరవేర్చం అన్నదాతలే మా ప్రథమ ప్రాధాన్యత అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో ప్రతి రైతుకు 20,000 రూపాయలు ఆర్థిక సహాయం. వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ నీటితో కళకళలాడుతున్న రిజర్వాయర్లు 90 శాతం నీటితో నిండి ఉన్న రిజర్వాయర్లు.ఆంధ్రప్రదేశ్ ధాన్యం సేకరణలో గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగింది 48 గంటల్లోనే రైతు ఖాతాలలో పంట డబ్బులు జమ చేస్తున్నాం. మామిడి,పొగాకు,మిర్చి, రైతు కష్టాలు అర్థం చేసుకుని వారికి గిట్టుబాటు ధర దక్కేలాగా ప్రభుత్వం చూసింది.వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవటానికి 300 కోట్లు పంట నష్టం పరిహారం అందించింది సాగునీటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయి. రాయలసీమ వరప్రదయని అయినా హంద్రీ నివా సుజల స్రవంతి(హెచ్ ఎం ఎస్ ఎస్ ) తోపాటు పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయి ఆయన తెలిపారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం నాయకులతో చేసారు ట్రక్టర్ లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి. వెంకటనారాయణ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్ట రామారావు, కన్నాపురం పిఏసిఎస్ అధ్యక్షులు ఎం.వీర్రాజు, డిప్పకాయలపాడు పి ఎ సి ఎస్ అధ్యక్షులు యనమదల దుర్గా మాధురి ప్రసాద్ ,





రామంజూపురం పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోనే శ్రీను,మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, కుక్కునూర్ మండలం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగు, వేలేరూపాడు మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ ,మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చిన్నరాజు, కొయ్యలగూడెం టౌన్ పార్టీ అధ్యక్షులు జేష్ట రామకృష్ణ, గంగిరెడ్ల మేఘాలదేవి, చింతల వెంకటరమణ, ఆకుల అరుణ, గద్దె అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ 2070 నాటికి సూపర్ పవర్‌గా అవతరిస్తుంది

బాపట్ల కలెక్టర్

స్వాతంత్ర దినోత్సవ బైక్ ర్యాలీలో కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు



**బాపట్ల ఆగస్టు 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారతదేశం 2070 నాటికి సూపర్ పవర్ దేశంగా అవతరిస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా, చైనా తర్వాత ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో నిలుస్తుందని, 2047 నాటికి సంపూర్ణాభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. జాతీయ సమైక్యతకు సూచికగా ప్రతి ఇంటిపై జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని తెలిపారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఆగస్టు 15న ప్రతి ఒక్కరు జెండా పండుగ జరుపుకోవాలని కోరారు.ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణా వరద ముప్పు బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం

పునరావాస కేంద్రాలు, రక్షణ బృందాలు సిద్ధంబీ 11 వేల మందిని తరలించే




**బాపట్ల ఆగస్టు 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వీక్షణ సమావేశంలో కలెక్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు.భారీ వర్షాల హెచ్చరికలతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశామని, లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాహనాలు, బోట్లు సిద్ధం చేశామని తెలిపారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని, కనీసం 11 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళిక ఉందన్నారు.పునరావాస కేంద్రాల్లో ఆహారం, వైద్య సదుపాయాలు, రెండు నెలల నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. రక్షణ చర్యలకు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను కొల్లూరులో ఉంచినట్లు, ముందస్తు నిధుల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ ఆర్డిఓ గ్లోరియా డీఎంహెచ్వో విజయలక్ష్మి సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్ తదితరు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## భార్యపై హత్యాయత్నం కేసులో భర్తకు 4 ఏళ్ల జైలు శిక్ష



**బాపట్ల ఆగస్టు 13 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** భార్యపై క్రూరంగా హత్యాయత్నానికి పాల్పడిన భర్త అమర్తలూరి అనిల్‌కుమార్‌కు రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెన్నెల 4 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించారు. 2023 జూన్ 26న ఉప్పూడి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్, మనస్పర్ధల కారణంగా ఇనుప రాడ్‌తో భార్య శబరీపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాడు. ఫిర్యాదు మేరకు రేపల్లె పోలీసులు కేసు నమోదు చేసి, అప్పటి ఎస్ఐ వై. సురేష్ వేగవంతంగా దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్ట్ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. శ్రీనివాసమూర్తి వాదనలు, పోలీసులు సమర్పించిన బలమైన సాక్ష్యాధారాలు కోర్టు ముందు నేరాన్ని నిరూపించాయి. ఈ కేసులో సాక్షులను ధైర్యంగా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు ఇచ్చి, సమయానికి కోర్టుకు హాజరు పరచడంలో రేపల్లె సీఐ ఎ. మల్లిఖార్జునరావు, కోర్టు కానిస్టేబుల్ మోకా చిన్న వీరలంకయ్యలు కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తులకు శిక్షలు పడడం ద్వారా బాధితులకు న్యాయం జరిగి, సమాజంలో చట్టం పట్ల విశ్వాసం పెరుగుతుందని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.

## క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేసిన...శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు


, ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు,






**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 13** విజయనగరం జిల్లాలోని విజ్జి స్టేడియం ను సందర్శించి క్రీడాకారుల్ని ప్రోత్సహించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు.క్రీడల ద్వారా మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. జాతీయ స్థాయి సర్టిఫికెట్ వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు, మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు కొవ్వాసు. జగదీశ్వరి, బుచ్చిరాజు, రమేష్ లు, పాల్గొన్నారు. అనంతరం శాప్ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, సమక్షంలో శాప్ బోర్డ్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, విజయనగరం లో ఉన్న విజ్జి స్టేడియం నందు కలిగిన మల్టీపర్పస్ బ్యాట్మెంటన్ హాల్, అసంపూర్తిగా ఉన్న స్పోర్ట్స్ స్కూల్ బిల్డింగును, బాక్సింగ్ మరియు యోగాహాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహచర బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

# పెరవలి గ్రామానికి చెందిన కారుమంచి చంద్రశేఖర్ కుమారుని వివాహానికిహాజరైన టిడిపి నాయకులు







రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర
రాష్ట్రవాల్మకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ

**ప్రజా జ్యోతి మద్దికేర/దేవనకొండ** పెరవలి గ్రామానికి చెందిన కారుమంచి చంద్రశేఖర్ కుమారుని మధుసూదన్ బాబు రితిక ల వివాహానికి తుగ్గలి నాగేంద్ర గారితో హాజరైన రాష్ట్రవాల్మకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు వివాహ అనంతరం పెరవలి లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం అనంతరం దేవనకొండ మండలం పి. కోటకొండ గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకొని అనంతరం విగ్రహాప్రతిష్ట కార్యక్రమం ఉద్దేశించి కబడ్డీ ఆటలు నిర్వహించడం జరిగింది ఈ ఆటలో గెలచిన కబడ్డీ జట్టుకు మొదటి బహుమతి అందజేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ గారు మరియు దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు గారు ఈ కార్యక్రమంలో పి. కోటకొండ గ్రామప్రజలు పాల్గొన్నారు

# పలు కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ



**ఆమదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అక్కివలస , సరుబుజ్జిలి మండలం మతలబుపేట గ్రామంలో పలు కుటుంబాలను మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు.మున్సిపాలిటీ పరిధిలోని అక్కివలస గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకులు యాళ్ల హేమంత్ తండ్రికి ఇటీవల గుండె సంబంధించిన వ్యాధికి శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆ కుటుంబాన్ని బుధవారం నాడు తమ్మినేని పరామర్శించారు.అదేవిధంగా అదే గ్రామంలో బండి సిమ్మయ్య ఇటీవల గుండె సంబంధించిన వ్యాధితోమరణించారు. సరుబుజ్జిలి మండలం మతల పేట గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు మెంబర్ కిల్లి లక్ష్మణరావు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. ఆయా కుటుంబాలను తమ్మినేని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ముత్తా విజయ్ మతలబు పేట సర్పంచ్ వీరఘట్టప కృష్ణ సనపల తవుడు సిమ్మ నాగరాజు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్షాల ప్రభావం కంకటపాలెం, జమ్ముల పాలెం పంట పొలాలు ఎమ్మెల్యే పరిశీలన





రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల ఆగస్టు 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాపట్ల మండలంలోని కంకటపాలెం, జమ్ములపాలెం గ్రామాల్లో విస్తారంగా పంట పొలాలు నీట మునిగాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పంటలకు కలిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. నీరు నిల్వ కారణంగా పంటలు పాడైపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడుతుందని, నష్టపరిహారం కోసం అవసరమైన నివేదికలు వెంటనే సమర్పింపజేస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ నక్కల వీర రాఘవయ్య, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి –** మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తోట రవి. గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఎంపీపీ తోట రవి పిలుపునిచ్చారు. బుధవారం కిర్లంపూడి మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ తోట రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్పిటిసి తోట గాంధీ ,కిర్లంపూడి సొసైటీ చైర్మన్, కుర్ల చినబాబు,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, పాల్గొన్న ఈ సమావేశంలో కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డాక్టర్ రాంబాబు నాయక్,జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ, ఎం పూర్ణిమ, ఏ ఓ నాగం సుధామాధురి, హౌసింగ్ ఎ ఇ, భవాని, పి ఆర్, జె ఇ, నారాయణ,ఎ పి ఓ, నాయుడు, తోపాటు పశుసంవర్ధక శాఖ, విద్యుత్ శాఖ, మత్స్య శాఖ, శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా మండల ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ, శృంగారాయపాలెం గ్రామ సర్పంచ్ పట్టు చంటిబాబు,సూతి శ్రీను పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిని పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాసిల్దార్ సాయి కిరణ్, పంచాయతీరాజ్ శాఖ డీఈ, వై ఉమా శంకర్, ఎంఈఓ, టి జోషెఫ్, వైద్యాధికారులు అభిషేక్,స్వాతి,కంటా శ్రీను,పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికల అదృశ్యం వేటపాలెం పోలీసులు 24 గంటల్లో కేసు ఛేదన

సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింపు




**బాపట్ల జిల్లా** వేటపాలెం పోలీసులు 24 గంటల్లోనే ఇద్దరు మైనర్ బాలికల అదృశ్యం కేసును ఛేదించారు. దేశాయిపేట, వేటపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతాలకు చెందిన స్నేహితులు, ఇంటర్మీడియట్ విద్యార్థినులు తల్లిదండ్రుల మందలింపుతో కళాశాలకు వెళ్తున్నట్టు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ పి. జనార్ధన్, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో, సీఐ పి. శేషగిరి రావు నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఐటీ కోర్ టీం సాంకేతిక సహకారంతో గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద బాలికలను గుర్తించి సురక్షితంగా తీసుకొచ్చారు. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో భాగస్వాములైన డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు, ఐటీ కోర్ టీం, ప్రత్యేక బృందాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.

## పల్లపు వారి శ్రీమంతం వేడుకల్లో

వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దిన్నేపాడు గ్రామం లో వడ్డేపల్లి కు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పల్లపు సుబ్బరాయుడు కోడలు అనిత శ్రీమంతం వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి అనితను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ మహ్మద్ రఫీ ఎంపీటీసీ సుబ్బరాయుడు, సుబ్బరాయుడు మదన రంగా సుబ్బయ్య, రామంజులు సురేంద్ర, గంగయ్య, శివ, గంగులయ్య, వెంకటరమణ ప్రసాద్ ఆంజనేయులు వెంకటరమణ మదన్ మోహన్, రెడ్డి, ఆంజనేయులు చుక్కా రాంబాబు కమ్మటి ఆంజనేయులు, చుక్క నాగరాజా, ఓబులేసు నాగరాజా బాబు శివ, శీను దామోదర్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సురపరాజు వారి వివాహ వేడుకలకు హాజరైన

వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దిన్నేపాడు గ్రామం లో నరసింహ రాజు పల్లెలో రామరాజు తనయుడు శ్రీకాంత్ వివాహ వేడుకలకు హాజరైన దిన్నెపాడు ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ మహ్మద్ రఫీ, డీలర్ నాగరాజు సుబ్బరాజు ఎంపీ వెంకటరాజు, సుబ్బరాం రాజు, నరసరాజు, రామరాజు అచ్చిరాజు ట్రాక్టర్ రాజు శ్రీరామరాజు, తదితరులు పాల్గొన్నారు.


## మహిళల భద్రతకు శక్తి యాప్ అత్యవసరంలో వెంటనే రక్షణ






**బాపట్ల, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళలు అనుకోని ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు వెంటనే పోలీస్ రక్షణ అందించడంలో శక్తి యాప్ కీలక పాత్ర పోషిస్తుందని బాపట్ల వెదుళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ మరియు పట్టణం గ్రామాల రహదారిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శక్తి బృంద అధికారి ఉమెన్ ఎస్సై అనిత తెలిపారు .జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులకు యాప్ వినియోగ విధానం, అలర్ట్ ద్వారా అందే తక్షణ సహాయం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన వంటి అంశాలపై వివరించారు.ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా శక్తి యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఒక క్లిక్‌తో సహాయం చేరుతుంది అని ఎస్సై అనిత సూచించారు. మహిళల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 ద్వారా వీడియో కాల్, ఫోన్ కాల్, మెసేజ్ పంపితే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సంకేతం వెళ్లి, బృందాలు తక్షణమే చేరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శక్తి బృంద సభ్యులు వేణు, ముని బాబు, జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఆచంట నియోజకవర్గంలో కుండపోత వర్షం.





**పోడూరు, ఆగస్టు 13,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంటనియోజకవర్గంలోని పోడూరు, ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ మండలంలో భారీ వర్షం కురిచింది .బుధవారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మెగాకృతమై కుండపోత వర్షం కురిసింది. దీంతో పలు పల్లపు ప్రాంతాలు జలమలమయ్యాయి. కాలనీలో రోడ్లు ముంపునకు గురయ్యాయి. అసలే అధ్వానంగా ఉన్న గ్రామీణ రహదారుల పరిస్థితి ఈ వర్షానికి మరింత దిగజారింది. కాలనీలో పక్కా డ్రైన్లు లేకపోవడంతో కచ్చ డ్రైన్లు పూడుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోయింది. దీంతో పోడూరు జగనన్న కాలనిలో రోడ్లు లేక కాలనీ జలమయమైంది. కాలనీ వాసులు బయటకు రావాలంటేనే భయమేస్తుందని కాల.నీ వాసులు వాపోయారు ఆచంట కచేరి సెంటర్ నుంచి మార్టేరు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి జలమలమయ్యింది. దీంతో ప్రయాణికులు వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. భారీ వర్షానికి తోడు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. మండలంలో గత రెండు నెలల నుంచి అడపాదడ గా కురిసిన వర్షాలే తప్ప ఇంత పెద్దగా వర్షం కొరవడం విశేషంగా చెప్పవచ్చు. ఈ వర్షంతో భూమి కాస్త చల్లబడడంతో పాటు ఉక్క పోత నుంచి కాస్త ఉపశమనం పొందారు ఈ వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కానీ కాలనీ వాసులు నీరు వెళ్లే మార్గం చూపాలని అధికారులను కోరుచున్నారు.

# నషాముక్త భారత్ అభియాన్
# విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన






**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శంఖవరం మండలం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, శంఖవరం మండలం ఐసిడిఎస్ సీడీపీఓ వెంకటలక్ష్మి పిలుపుతో అన్నవరం దేవస్థాన జూనియర్ కళాశాలలో నషాముక్త భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగరపు విజయ మాట్లాడుతూ విద్యార్థి దశ భవిష్యత్తు పునాది. మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండి, చదువుపై దృష్టి పెట్టాలి. సమాజంలో మత్తు పదార్థాల ప్రమాదాలను గుర్తించి, బానిసలైన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు చేరవేయాలి అని సూచించారు. తర్వాత ప్రాజెక్ట్ సూపర్వైజర్ బత్తుల రజిని మాట్లాడుతూ మంచి అలవాట్లు, సక్రమమైన జీవన శైలి వల్లే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి అని విద్యార్థులను ప్రేరేపించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ మాట్లాడుతూ ఈ వయసులో కృషి చేస్తేనే భవిష్యత్తులో మంచి స్థాయి పొందవచ్చు అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఎస్. పద్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దెయ్యాల కట్టు తెగిపోవడంతో రహదారి దెబ్బతింది సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశాలు





**అన్నవరం ఆగస్టు 13 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ ప్రత్తిపాడు నియోజకవర్గం** రౌతులపూడి మండలం బలరామపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెరువు గట్టు (దెయ్యాల కట్టు) తెగిపోవడంతో, బలరామపురం ఏ.మల్లవరం రహదారిపై నీరు ప్రవహించింది. దీంతో రహదారి ఒక భాగం కూలిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా తక్షణమే ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. స్థానిక తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమై, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అత్యవసరంగా గట్టు మరమ్మతులు పూర్తి చేసి, రహదారి రాకపోకలను పునరుద్ధరించాలి అని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఎమ్మెల్యే స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులతో జావిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రధానమైన ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యం స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావం, కృషి, పట్టుదల, ధనాత్మక ఆలోచన, అలాగే ఒత్తిడిని జయించే నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. మంచి నడవడికతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేస్తే ఎవరైనా తమ కలలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు. టైమ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలక పాత్ర పోషిస్తాయని, భావవ్యక్తీకరణ నైపుణ్యం ద్వారా విషయాన్ని ఎదురుగా ఉన్న వారికి సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించగలగడం విజయానికి మార్గం చూపుతుందని చెప్పారు. ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకోవడం మరియు నిరంతర అభ్యాసం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు. అదేవిధంగా, ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా అడిగే ప్రశ్నలు, వాటి సమర్థవంతమైన సమాధానాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అంకగణిత మరియు రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. కళాశాల డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని, కళాశాలలో నిర్వహించే ప్రతి అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## జగన్‌కి హెలిప్యాడ్ వద్ద ఆత్మీయ స్వాగతం



**పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి** భీమవరం నియోజకవర్గం ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ని హెలిప్యాడ్ వద్ద ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు రామచంద్రపురం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి

## అంచల రెడ్డి కుమార్,

**వాణి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు గారు మరియు తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు,నాగభూషణ రెడ్డిగారు**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బుధవారం రోజు రాత్రి రాయచోటి పట్టణం నందు గల శ్రీ సుధా కన్వెన్షన్లో అచల రెడ్డి కుమార్ వెడ్స్ వాణి ల వివాహా వేడుకలలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు, ఐటిడిపి నాయకుడు నాగభూషణ రెడ్డి, పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి

ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బుధవారం రోజు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాలఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మరియు కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి గజమాలతో, పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం.



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** దేశ భవిష్యత్తును కృంగదీసేమాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం అంటూ పిలుపునిచ్చిన అధికారులు.ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా “నషా ముక్త్ భారత్ అభియాన్” కార్యక్రమాలు నిర్వహించిన పోలీసు అధికారులు. కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్చిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ. హరీష్ గుప్తా ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, ఈగల్ ఐజీ. శ్రీ. ఆకే రవికృష్ణ ఐపీఎస్,. గారి సూచనలతో.. జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు “నషా ముక్త్ భారత్ అభియాన్” లో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు

# ప్రత్యామ్నాయ రాజకీయాలకు దిశగా సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు

**రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం కొరకు ఆగస్టు 23న చలో ఒంగోలు గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ పిలుపు**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడి ప్రత్యామ్నాయ రాజకీయాల దిశగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు వేదిక కాబోతున్నట్లు ఒంగోలులో జరగబోతున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు సందర్భంగా ఆగస్టు 23 వ తేదీ జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు విద్యార్థి యువజన కార్మిక కర్షక రైతు ప్రజాస్వామ్యవాదులు పాల్గొనాలని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాసభల గోడపత్రాలను విడుదల చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రావుల వెంకయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణమూర్తి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య లతోపాటు వందలాది మంది కళాకారులు సినీ కళాకారులు ప్రజాస్వామ్యవాదులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్.డి.ఏ 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత, పన్నుల భారం తగ్గింపు, ధరల నియంత్రణ, ప్రతి ఒక్కరికి తమ అకౌంట్లలలో 15 లక్షల డబ్బు జమ, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమైపోయి. శ్రమజీవుల స్వేదంతో నిర్మితమైన ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ, ఆదానీలాంటి సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తున్నారని. బ్యాంక్ రుణాల పేరుతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టి విదేశాలకు పారిపోయే విజయామాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ లాంటి వారికి ఎర్ర తివాచి పరిచి సాగనంపు తున్నారని. ఖనిజ నిక్షేపాలను కొల్లగొట్టేందుకు ఆపరేషన్ ఖగార్ పేరుతో గిరిజనులను మావోయిస్టులను అంతం చేస్తున్నారని దేశంలో సంపదను సృష్టించడంలో భాగస్వామ్యమవుతున్న కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి దోపిడీకి చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలని. ఉన్న వాడికి లేనివాడికి అంతరం పెంచింది.ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకునెట్టి నిరుద్యోగ సమస్య తీర్చకుండా తినే తిండిపైన, కట్టుకునే బట్టలపైన ఆంక్షలు విధించి, కులంపేరుతో, మతం పేరుతో, భావం పేరుతో, భాష పేరుతో, దేవుని పేరుతో, దేశభక్తి అంటేనే బిజెపికి పేటెంట్ గా ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నది. సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పిఆర్, వక్స్ చట్ట సవరణ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నది. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాలరాస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ స్వార్థానికి దుర్వినియోగం చేస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తున్నది. విద్యారంగంలో మత విద్వేషాలను చొప్పిస్తున్నది. రాజ్యాంగంపై, రిజర్వేషన్లపై చర్చకు పెట్టి సనాతనం పేరుతో, మనువాదం పేరుతో మనుషులను విడదీస్తోంది. విభజన హామీలయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు, రాష్ట్ర రాజధాని నిర్మాణ బాధ్యత ,రాయలసీమకు చెందవలసిన నీటి వాటాలను కూడా దక్కకుండా రాయలసీమను శాశ్వతంగా ఎడారి చేసేందుకు కుట్రలు చేస్తున్నారని. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టుపెట్టి, ఉగ్రవాదంపై పోరాటం పేరుతో దేశంలో ఉన్న ప్రతిపక్షాలపై, ముఖ్యంగా ప్రశ్నించే గొంతుకులను హతమారుస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో తీర్చలేని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన సూపర్సిక్స్ పథకాలయిన పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షల పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని. మహిళలకు ఉచిత బస్సు, రైతులకు అన్నదాతా సుఖీభవ అమలులో వాయిదాల పర్వం కొనసాగుతోందని. ఉచిత గ్యాస్ పథకానికి ఊతం లేదు, మహిళా శక్తిలో సారంలేదు. ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ప్రభుత్వంపై నమ్మకం పోయి విద్యార్థులపై వత్తిడి పెరిగిందని. నిరుద్యోగ భృతి




నీరుగారిపోయి నోటిఫికేషన్లపై ఆశలు వదులుకుంటున్నారని ఎస్సి, ఎసిటి లకు రాయితీ రుణాలు అందని ద్రాక్షలా మారాయి. ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండా పి4 పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ఉద్యోగ వర్గాలపై నిర్బంద వసూలును ఉసిగొల్పుతున్నది. పాలించే పాలకులెవరైనా కేంద్రంలో బిజెపితో అంటకాగుతూ రాష్ట్ర అభివృద్ధికి అవసరమయిన నిధులు రాబట్టకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాల రూపకల్పనలో బేషరతుగా మద్దతు తెలుపుతున్నాయి. రాష్ట్రంలో ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ మాఫియా రాజ్యమేలుతోంది. ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు కార్మికులకిచ్చిన వాగ్దానాలు డి.ఏ బకాయిలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీసవేతనం, పనిగంటల అమలు, రెగ్యులరైజ్, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అమలుకు నోచుకోవడం లేదు. కరువు. వలసలు, ఆత్మహత్యల శాశ్వత విముక్తికి పెండింగ్లో ఉన్న గాలేరు-నగరి, హంద్రీ-నీవా, జురీకోన, వెలిగల్లు ప్రాజెక్టులు, పంటకాలువల పూర్తికి , తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిధులు, నికర జలాల కేటాయింపులో నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కిష్టప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, సాంబశివ, కే మురళి, మండెం సుధీర్ ఎం శివరామకృష్ణదేవరా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, ఈఐటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ కుమార్, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హరి, సిపిఐ నాయకులు నిజాం తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధర దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**మదనపల్లె, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** బుధవారం ఉదయం మదనపల్లె (పట్టణ) లోని చౌక ధర దుకాణాన్ని (షాప్ నెంబర్: 1081033) జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ దుకాణ సిబ్బందిని వివిధ విషయాలు అడిగి తగు సూచనలు చేశారు.

## పలు వివాహ వేడుకల్లో లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** సంబేపల్లి మండలం శిబ్యాల గ్రామం మల్లయ్య కుంట గారి పల్లి లో ఉండే కేతంరెడ్డి ధనంజయ రెడ్డి మానస వధూవరులకు వివాహ శు భాకాంక్షలు తెలియజేసిన లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి గారు చక్రాపేట మండలం సురభి గ్రామం వధూవరులు విష్ణు హేమావతి లకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో రాయచోటి జడ్పిటిసి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రమణారెడ్డి సర్పంచ్ ఉమాపతి రెడ్డి ఎర్రం రెడ్డి వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## మాదిగల సమస్యలపై కె.వి పల్లి మండల తాహసిల్దార్ గారితో చర్చించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 13 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా కెవిపల్లి మండలంలోని మాదిగల పలు సమస్యలను తెలుసుకొని వారి సమస్యలపై ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులతో చర్చించి మండలంలోని మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను అతి త్వరలో పూర్తిగా పరిష్కరిస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు హామీ ఇచ్చారు. అనంతరం కేవపల్లి మండల తాహసిల్దార్ గారిని కలిసి మండల వ్యాప్తంగా ఉన్న నా జాతి బిడ్డలు మాదిగలు ప్రధానంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను, ఇల్లు లేని నిరుపేదలైన మాదిగలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, ప్రధానంగా మాదిగల స్మశాన వాటికను కబ్జా చేసిన భూకబ్జాదారులపై చర్యలు తీసుకొని మాదిగలకు తిరిగి స్మశానవాటికను కేటాయించి మాదిగల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని కేవిపల్లి మండల తాహసిల్దార్ గారితో చర్చించడం




జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డి సురేష్, రాష్ట్ర కార్యదర్శి గురు శంకర్

## పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీ పై గాలివీడు మండలం నూలువీడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**గాలివీడు, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అందిన భూమి సమస్యపై గాలివీడు మండలం నూడివీడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గాలివీడు మండల తాసిల్దార్ కు భూమి సమస్యపై తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలు గాలివీడు మండల తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారికి మద్దతుగా నిలవండి

**బీజేపీ పార్టీ ఓట్లు చోరీ విషయాన్ని ఎండ గట్టండి**

**బిజెపి కల్లు దుకాణం.. అన్నదమ్ములు చంద్రబాబు, జగన్..**

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రజలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు**




**అమరావతి :** కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారికి మద్దతుగా నిలిచి బీజేపీ పార్టీ ఓట్లు చోరీ విషయాన్ని ఎండ గట్టాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. బుదవారం అమరావతి లో ఏపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారు......రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలపై ఎంక్వైరీ చేయడం లేదు....అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదు అనేది బిజెపి కుట్ర... రాహుల్ గాంధీకి ప్రధాని పదవి కొత్త కాదు.. ఆ ప్రధాని పోస్టు పుట్టిందే వాళ్ళింట్లో ఈసీ ని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.. రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష సాధింపు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల ద్వారా దొంగ ఓట్లు తయారు చేసారు..ఎలక్షన్ కమిషన్ కూడా ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ రీడర్ అని చెప్పక తప్పడం లేదు పాకిస్తాన్ లాంటి విధానాలు అమలు చేయాలనే కుట్ర బిజెపి చేస్తోందిఓటుహక్కు మి చేతిలోంచీ పోవాలనేదే బిజెపి ఆలోచన ప్రజలారా గమనించండి అని జగ్గ రెడ్డి విజ్ఞప్తి చేసారు.రాహుల్ గాంధీ ప్రయత్నాలకు తోడవండి..ఆ పోస్టు ఆశ పెద్దగా వారికి ఉండదు...అలమరా ఎత్తుకెళ్ళిపోదు ఏ దొంగా.. ఏం అనుకుంటున్నారు కిరణ్ కుమార్ రెడ్డిగారూ..ఏపీకి బిజెపి తండ్రి, జగన్ చంద్రబాబు కొడుకులు...ఏపీ పాలిటిక్స్ కల్లుదుకాణం దగ్గర కూచునే అన్నదమ్ముల్లా ఉంటుంది బిజెపి కల్లు దుకాణం.. అన్నదమ్ములు చంద్రబాబు, జగన్.. రాష్ట్ర విభజనకు లెటర్లు ఇచ్చింది చంద్రబాబు, జగన్మా కాంగ్రెస్ లో అందరూ దమ్మున్నోళ్ళమే..కోమటిరెడ్డి సోదరులు దమ్మున్న వాళ్ళే...చంద్రబాబు, జగన్ లు ఇద్దరూ బానిసలు కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారుఈసీ ని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.. రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష సాధింపు ఎలక్షన్ కమిషన్ బిజెపి అడుగు జాడల్లో నడుస్తోంది బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయి×ప్రతీ ఒక్కరికీ ఓటు ద్వారా స్వతంత్రం, స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించింది ఎవ్వరూ ఊహించని విధంగా మూడోసారి మోదీ ప్రధాని అయ్యాక పలు అనుమానాలు వచ్చాయి×మోదీ ప్రధాని అవడానికి కారణమైన నలభైకి పైగా ఎంపీల ఓట్లు బోగస్ అని అనుమానం అది నిజమా అబద్ధమా చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ ది..భద్రతగా భావించే ఎలక్షన్ కమిషన్ తప్పు దారి పట్టింది మారు మూల గ్రామాలలో, కనిపించని ప్రాంతాలలో దొంగ ఓట్లను నమోదు చేయించి గెలుపుకు ప్రణాళిక చేసారు×దొంగ ఓట్ల ద్వారా అధికారం లోకి వచ్చారు.. ముప్పై, నలభై ఏళ్ళ నుంచీ ఇది జరుగుతోందని అనుమానం×వ్యూహాత్మకంగా బిజెపి చేస్తున్న ప్రయత్నం దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయి×దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్ఎస్ఎస్×దేశం మొత్తం ఈ దొంగ ఓట్ల ప్రక్రియ జరిగింది×రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి ది కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది×మూడోసారి బిజెపి రావడానికి చేసిన కుట్ర దొంగ ఓట్లు ఎలక్షన్ కమిషన్ బిజెపి అడుగు జాడల్లో నడుస్తోంది కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో మాజీ సీఎంబిజెపి స్క్రిప్ట్ చదవాలి కాబట్టి కిరణ్ కుమార్ రెడ్డి అదే చేసాడుకిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమిషనరా అర్థం కాలేదన్నారు.

## నెల్లూరులో పట్టపగలు నడి బజార్లో మరో దారుణ హత్య




**ఆగస్టు 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** షేక్ లైక్ అనే 30 ఏళ్ల యువకుడిని మూలపేటలోని అలంకార్ సెంటర్లో వెంబడించి నరికి చంపిన దుండగులు నడిరోడ్డుపై ఇద్దరు యువకులు కత్తులతో తరిమి తరిమి లైక్ ను నరికి చంపినట్టు తెలుపుతున్న స్థానికులు దుండగులుకు మృతుడు లైక్ కు పాత కక్షల నేపథ్యంలోని హత్య జరిగి ఉంటుంది అనుమానిస్తున్న పోలీసులు హంతకులు మృతుడు లైక్ స్నేహితులు నూర్, మరో వ్యక్తిగా ప్రాథమిక సమాచారం సేకరించిన పోలీసులు నెల్లూరులో దారుణం చోటుచేసుకుంది. నగరంలోని అలంకార్ సెంటర్లో లైక్ అనే 30 ఏళ్ల యువకుడ్ని అందరూ చూస్తుండగా వెంబడించి తరుముకుంటూ వెళ్లి కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారు. పాత గొడవల నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## గణేశ నవదుర్గా మండలి నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**కోరుట్ల :** పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య బుధవారం ప్రమాణస్వీకారం చేయించారు. గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సంపూర్ణ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆలయ అభివృద్ధికి అంకిత భావంగా కృషి చేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## బీమాను అందరికీ చేర్చడమే లక్ష్యం




దేశంలో ప్రతీ ఒక్కరికీ జీవిత బీమాను చేర్చాలని నిర్దేశించుకున్నామని ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి తెలిపారు. 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంగా పెట్టుకున్నామని మంగళ వారం ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దొరైస్వామి తెలిపారు. సెప్టెంబర్‌తో ముగియనున్న రెండో త్రైమాసికంలో పాలసీల విక్రయాల్లో మరింత వృద్ధి నమోదు కానుందన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రీమియంలో రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, నాన్-పార్టిసిపేటింగ్ ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి పాలసీ అమ్మకాల ప్రీమియం 9.45 శాతం వద్ధితో రూ.54,238 కోట్లకు చేరింది. ఇది 2024-25లో రూ.49,543 కోట్లుగా ఉంది. 2026 జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో కొత్త బిజినెస్ ప్రీమియం (ఎన్‌సీపీ)19.78 శాతం పెరిగి రూ.11,337 కోట్లకు చేరింది. 2026 మార్చి నాటికి ఐదారు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టాలని ఎల్ఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా కృత్రిమ మేధా (ఏఐ)ను పాలసీ సేవలు, క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉపయోగించుకోవాలని ఎల్ఐసి యోచిస్తోంది. గడిచిన జూన్ త్రైమాసికం లో ఎల్ఐసీ నికర లాభాలు 9.61 శాతం పెరిగి రూ.10,461 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం ప్రీమియం ఆదాయం 15.27 శాతం వృద్ధితో రూ.1.14 లక్షల కోట్లకు చేరింది.

## ఇండిగోకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు




విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తున్న డైరెక్టరైట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) అందులో భాగంగా ఇండిగోకు తాజా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దాదాపు 1,700 మంది పైలట్లకు నిర్వహించిన సిమ్యులేటర్ శిక్షణలో లోపాలున్నాయని ఆరోపిస్తూ ఏవియేషన్ రెగ్యులేటర్ ఇండిగోకు ఈ నోటీసులు ఇచ్చింది. గత నెలలో ఎయిర్‌లైన్ సంస్థ నుంచి వచ్చిన రికార్డులు, నివేదికలను పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్టు మంగళవారం డీజీసీఏ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఇండిగో నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కమాండ్, ఫస్ట్ ఆఫీసర్ పైలట్‌లతో సహా దాదాపు 1,700 మంది పైలట్‌లకు కేటగిరీ సీ లేదా క్రిటికల్ ఎయిర్‌ఫీల్డ్ శిక్షణ అర్హత లేని సిమ్యులేటర్లతో నిర్వహించారని డీజీసీఏ కనుగొంది. పైలట్‌లు శిక్షణ పొందిన కాలికట్, లేహ్, ఖాట్మండు వంటి కొన్ని విమానాశ్రయాలలోని సిమ్యులేటర్లు కార్యకలాపాలకు అర్హత లేనివని కూడా డీజీసీఏ గుర్తించింది. టేబుల్ టాప్ రన్‌వే ఉన్న కాలికట్ లాంటి కొన్ని విమానాశ్రయాలు విమాన కార్యకలాపాల నిర్వహణకు అదనపు అవసరాలు కావాల్సి ఉందని పేర్కొంది.

## 'గూగుల్ పిక్సెల్ 8ఎ'పై భారీ ఆఫర్

కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది నిజంగా శుభవార్త. ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ నుంచి వచ్చిన తాజా మోడల్ పిక్సెల్ 8ఎ ఇప్పుడు ఆకర్షణీయమైన ధరకు లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ ప్రకటించిన ఈ ఆఫర్‌తో, మార్కెట్లో అత్యుత్తమ ఫీచర్లతో ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్‌ను ఊహించని తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా గూగుల్ పిక్సెల్ 8ఎ (128+దీ వేరియంట్) మార్కెట్లో ధర రూ. 52,999. అయితే, ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం ఏకంగా రూ. 15,000 ఫ్లాట్ డిస్కౌంట్ అందిస్తోంది. దీంతో ఈ ఫోన్ ధర రూ. 37,999కు తగ్గింది.ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌కు తోడు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఈఎంఐ లావాదేవీల ద్వారా కొనుగోలు చేసే కస్టమర్లకు మరొక రూ. 7,000 తగ్గింపు లభిస్తుంది. ఈ రెండు ఆఫర్లను కలిపితే, పిక్సెల్ 8ఎ ధర కేవలం రూ. 30,999కు చేరింది. కొనుగోలుదారుల సౌలభ్యం కోసం ఫ్లిప్‌కార్ట్, ఎంపిక చేసిన బ్యాంక్ క్రెడిట్ కార్డులపై ఆరు నెలల నోకాస్ట్ ఈఎంఐ సదుపాయం అందిస్తోంది. దీని ద్వారా కస్టమర్లు వడ్డీ లేకుండా సులభంగా చెల్లింపులు చేయవచ్చు.మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్‌చేంజ్ చేయడం ద్వారా, గరిష్టంగా రూ. 33,000 వరకు అదనపు తగ్గింపు పొందవచ్చు. ఈ విలువ మీ పాత ఫోన్ బ్రాండ్, మోడల్, కండిషన్‌పై ఆధారపడి ఉంటుంది. పాత ఫోన్ మంచి కండిషన్‌లో ఉంటే, కొత్త పిక్సెల్ 8ఎను మరింత తక్కువ ధరకు సొంతం



చేసుకోవచ్చు.గూగుల్ పిక్సెల్ 8ఎ స్మార్ట్‌ఫోన్ అద్భుతమైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఈ ఫోన్‌లో 6.1 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, 120 హెచ్‌జడ్ రిఫ్రెష్ రేట్, 2,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. డిస్‌ప్లే రక్షణ కోసం కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3ని ఉపయోగించారు. గూగుల్ సొంత టెన్సర్ జీ3 చిప్‌సెట్‌తో పనిచేసే ఈ ఫోన్‌లో 8 జీబీ ర్యామ్, 128, 256 జీబీ స్టోరేజ్ ఆప్షన్లు ఉన్నాయి.గూగుల్ పిక్సెల్ ఫోన్లంటేనే కెమెరాలకు పెట్టింది పేరు. దీనికి తగ్గట్టుగానే, ఈ ఫోన్‌లో 64 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 13 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది.

## తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు

గత మూడు రోజుల నుంచి బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. బంగారం బార్ల దిగుమతులపై అమెరికా సుంకాలు విధించబోతుందనే వార్తలతో బులియన్ మార్కెట్లో +శీశ్రీs ధరలు ఆ మధ్య ఒక్కసారిగా పెరిగాయి. అయితే ట్రంప్ ఎటువంటి సుంకాలు విధించడం లేదని చెప్పడంతో పసిడి ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. +శీశ్రీs మీద సుంకాలు లేకపోవడంతో పెట్టుబడిదారులు బంగారం నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఇతర ఆస్తుల వైపు వాటిని మళ్లించారు. ఈ నేపథ్యంలో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు 100 గ్రాముల +శీశ్రీs ధర రూ.100 తగ్గింది. భారత్-అమెరికా దేశాల మధ్య సుంకాల వార్ దెబ్బకి బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు తొలి వారంలో 10 గ్రాముల ధర దాదాపు రూ. 6 వేలకు పైగానే పెరిగింది. తాజాగా పసిడి నేల చూపులు చూస్తోంది. వచ్చే పండుగ సీజన్ నేపథ్యంలో %+శీశ్రీs% ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము బంగారం రూపాయి తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,139 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,294 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,604 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.100 తగ్గి రూ. 10,13,900 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22



క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.100 తగ్గి రూ. 9,29,400 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర రూ.100 తగ్గి 100 గ్రాములు రూ.7,60,400 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,940 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,040 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. ముంబైలో బంగారం ధరలను పరిశీలించినట్ల యితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,940 పలుకుతోంది.

## 4 శాతం తగ్గిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 3.95 శాతం తగ్గి రూ.6.64 లక్షల కోట్లకు చేరుకున్నాయని మంగళవారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే కాలంలో సేకరించిన రూ.6.91 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. అధిక రీఫండ్‌ల కారణంగానే వసూళ్లలో క్షీణత నమోదైందని ప్రభుత్వం తెలిపింది. మొత్తం వసూళ్లలో నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు దాదాపు రూ.2.29 లక్షల కోట్లు కాగా, కార్పొరేట్ యేతర పన్ను వసూళ్లు రూ.4.12 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 11 మధ్య సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) వసూళ్లు రూ.22,362 కోట్లు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జారీ చేసిన వాపసులు 10 శాతం పెరిగి రూ.1.35 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సమీక్షించిన కాలంలో స్థూల వసూళ్లు (రీఫండ్‌లకు ముందు) రూ.7.99 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో వచ్చిన రూ.8.14 లక్షల కోట్ల కంటే 1.87 శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) ప్రభుత్వం ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.25.20 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేసింది, ఈ మొత్తం క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 12.7 శాతం ఎక్కువ.

# స్పోర్ట్స్

## ఐపీఎల్-2025లో అట్టర్ ప్లాప్.. కట్ చేస్తే! టీమిండియా లెజెండ్‌పై వేటు?

ఐపీఎల్-2026 సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ సపోర్ట్ స్టాఫ్‌లో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఆ జట్టు మెంటార్, టీమిండియా పేస్ బౌలింగ్ దిగ్గజం జహీర్ ఖాన్‌పై వేటు వేసేందుకు లక్నో యాజమాన్యం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత ఐపీఎల్ సీజన్‌లో లక్నో దారుణ ప్రదర్శన కనబరిచింది. వరుసగా రెండో సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్‌కు చేరడంలో లక్నో విఫలమైంది. 14 మ్యాచ్‌లలో కేవలం ఆరింట మాత్రమే విజయం సాధించిన సూపర్ జెయింట్స్.. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. కాగా ఐపీఎల్-2024 సీజన్‌కు ముందు గౌతమ్ గంభీర్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీతో జత కట్టిన తర్వాత లక్నో కోచింగ్ స్టాఫ్‌లో జహీర్ చేరాడు. ఆ ఏడాది సీజన్‌నూ లక్నో ఏడో స్థానంతో ముగించింది. జహీర్ మెంటార్‌గా ఉంటూనే లక్నో బౌలింగ్ కోచ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. అయితే జాక్ మెంటార్‌షిప్ పట్ల లక్నో మెనేజ్‌మెంట్ ఆసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో అతడికి వీడ్కోలు పలికి మరొకరిని నియమించాలని సూపర్ జైంట్స్ ఫ్రాంఛైజీ




భావిస్తున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఇప్పటికే లక్నో కొత్త బౌలింగ్ కోచ్ అరుణ్ భరత్ ఎంపికయ్యాడు. త్వరలో కొత్త మెంటార్‌ను కూడా లక్నో నియమించనుంది. అంతేకాకుండా ఆర్‌పీఎస్‌జీ గ్రూపు ఆధ్వర్యంలో ఉన్న అన్ని జట్లను పర్యవేక్షించేందుకు కొత్త క్రికెట్ డైరెక్టర్‌ను కూడా నియమించేందుకు సంజీవ్ గోయెంకా సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ అంచనాలు పెట్టుకున్న లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ సైతం రాణించలేకపోయాడు. ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ మినహా మిగితా మ్యాచ్‌లలో పంత్ విఫలమయ్యాడు. కాగా పంత్‌ను రూ. 27 కోట్ల రికార్డు ధరకు లక్నో ఫ్రాంచైజీ సొంతం చేసుకుంది.జ

## 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించేందుకు భారత్ బిడ్!

2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి భారత ఒలింపిక్ సంఘం అధికారికంగా ఆమోదం తెలిపింది. 2030 కామన్వెల్త్ క్రీడలకు అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు బిడ్‌ను సిద్ధం చేస్తుండగా.. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి పోటీ నుంచి కెనడా తప్పుకోవడంతో భారత్‌కు అవకాశాలు పెరిగాయి. ఇప్పటికే ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్.. బిడ్ పత్రాలను ఈ నెల 31లోగా అందజేయాల్సి ఉంది. మెగా ఈవెంట్‌కు అయ్యే ఖర్చులన్నింటినీ భారత ప్రభుత్వమే భరిస్తుందని ఐవోసీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఐవోసీ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడలకు సంబంధించి జనరల్ హౌస్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. సన్నాహకాలను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కామన్వెల్త్ స్పోర్ట్ గేమ్స్ డైరెక్టర్ డారెన్ హాల్ నేతృత్వంలోని బృందం అహ్మదాబాద్‌లోని క్రీడా వేదికలను పరిశీలించడంతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోనూ సమావేశమైన విషయం తెలిసిందే. మరోసారి ప్రతినిధి బృందం సైతం ఈ నెలలో పర్యటించనున్నది. ఈ నెల చివరలో కామన్వెల్త్ క్రీడల ప్రతినిధి బృందం అహ్మదాబాద్‌కు చేరుకుంటుందని భావిస్తున్నారు. నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీ ఆతిథ్య దేశాన్ని నిర్ణయిస్తుంది. వచ్చే ఏడాది గ్లాస్గో వేదికగా జరుగనున్న క్రీడల తరహాలో కాకుం డా.. 2030 పూర్తిస్థాయిలో క్రీడలను నిర్వహించనున్నట్లు ఐవోసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రోహిత్ రాజ్‌పాల్ పేర్కొన్నారు. షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడలతోపా ఆటు కబడ్డీ, ఖోఖో పోటీలను సైతం ఈ క్రీడల్లో చేర్చాలని



యోచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భారత్ గతంలోనూ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. 2010లో ఢిల్లీ వేదికగా విజయవంతంగా నిర్వహించింది.

## 34 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ నెగ్గిన వెస్టిండీస్




ట్రినిడాడ్: పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను వెస్టిండీస్ సొంతం చేసుకున్నది. మూడో వన్డేలో 202 రన్స్ భారీ తేడాతో విజయం నమోదు చేసింది. విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ ఆరు వికెట్లు తీసుకోగా, కెప్టెన్ శాయ్ హెూప్ అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కైవసం చేసుకున్నది. 1991 తర్వాత అంటే.. 34 ఏళ్ల తర్వాత పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను విండీస్ గెలుచుకున్నది. మూడో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 294 రన్స్ చేసింది. విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్ 120 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో రోస్టన్ ఛేజ్ 36, జస్టిన్ గ్రీవ్స్ 43 రన్స్ చేశారు. పాక్ బౌలర్లలో నసీమ్ షా, అబ్రార్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 295 టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ షాకిచ్చాడు. నిప్పులు చెరిగే వేగంతో అతను బంతులు విసిరాడు. దీంతో పాక్ బ్యాటర్లు తడబడ్డారు. కేవలం 92 పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది. విండీస్ 42 ఓవర్లలో 184 రన్స్ చేసి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ సమయంలో హెూప్, గ్రీవ్స్ భారీ షాట్లతో అలరించారు. ఆ ఇద్దరూ చివరి 8 ఓవర్లలో 110 రన్స్ చేశారు. వన్డేల్లో హెూప్ 18వ సెంచరీ నమోదు చేవాడు. అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మూడవ విండీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్లలో క్రిస్ గేల్ 25, బ్రియాన్ లారా 19 ఉన్నారు.



## నిధి అగర్వాల్‌కు ప్రభాస్ సర్‌ప్రైజ్.. అదేంటో తెలుసా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆహార ప్రియుడని మనకు తెలిసిందే. అంతేకాదు.. అతిథులకు మర్యాద చేయడంలో ఇంకా ముందుంటారు. అది సెట్‌లో అయినా.. ఇంట్లో అయినా సరే కడుపునిండా భోజనం పెట్టే పంపిస్తాడు. అలా ఇప్పటికే షూటింగ్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలకు సైతం భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. తాజాగా హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి ?అగర్వాల్‌కు భోజనం పంపించారు మన ప్రభాస్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రభాస్‌తో పాటు వంశీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. ఆంధ్ర వంటకాలతో పాటు అద్భుతమైన మీల్స్ దొరికాయని సంతోషం వ్యక్తం చేసింది. ప్రభాస్ హీరోగా వస్తోన్న రొమాంటిక్ హారర్ ఫిల్మ్ ది రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. ది రాజాసాబ్ విడుదల తేదీని ఫిక్స్ చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 5 థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఏపీకి ప్రభుత్వ కారులో నిధి అగర్వాల్ ప్రయాణించారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు వెళ్లిన నిధి అగర్వాల్‌కు ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని బోర్డ్ ఉన్న కారులో వెళ్లారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ఆ తర్వాత ఆ కారు ఏర్పాటులో తన ప్రమేయం లేదంటూ క్లారిటీ ఇస్తూ లేఖను పోస్ట్ చేసింది. గతనెల రిలీజైన హరిహర వీరమల్లులో హీరోయిన్‌గా నిధి అగర్వాల్ కనిపించింది.



## సీక్రెట్స్ రివీల్ చేయకండి: హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్


ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు కలిసి నటించిన వార్ 2 చిత్రం మరికొన్ని గంటల్లో(ఆగస్ట్ 14) ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండడంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. "వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి. స్పాయిలర్‌లను ఆపండి. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు.



## అమ్మాయి సినిమా చేయడం అంత ఈజీ కాదంటూ ఏడ్చేసిన హీరోయిన్

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ మూవీ పరదా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదల కానుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మంగళవారం నాడు విజయవాడలో జరిగిన పరదా ఈవెంట్‌లో అనుపమ కన్నీళ్లు పెట్టుకుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పూర్తి చేసిన సినిమా పరదా. దయచేసి ఈ సినిమాకు సపోర్ట్ చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎందుకిలా ఎమోషనల్ అవుతున్నారన్న ప్రశ్నకు.. ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఒకమ్మాయి సినిమా చేసి ముందుకు రావడం అంత సులువేమీ కాదు. మూవీ చేయడానికన్నా దాన్ని రిలీజ్ చేయడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. నా సినిమా కాబట్టి చూడమని చెప్పడం లేదు. నేను చేసిన సినిమాల్లోనే సగం నాకు నచ్చవు. విమర్శిస్తూ ఉంటాను. కానీ, ఈ మూవీలో నేను విమర్శించడానికేం లేదు అంటూ ఏడ్చేసింది.

## నా లక్ష్యం స్టార్ అవడం కాదు.. మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com